త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక


## 12 ఏళ్లకే ఆర్మీకి రాజీనామా!

మేజర్ రిషభ్ సంచలన నిర్ణయం..
రాష్ట్రపతి వద్ద విధులు..



2లో

సెప్టెంబర్ 5న సీజేపీ

## నిరసన.. సుప్రీం అనుమతి!

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి



2లో


సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం 1 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


# కరవు నేలపై
# కృష్ణమ్మ సిరులు..



- పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న మూడు జిల్లాల ప్రజల కల సాకారం
- దోర్నాల వద్ద కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి
- తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు
- ప్రారంభోత్సవానికి భారీగా హాజరైన రైతులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు

ఒంగోలు రూరల్: వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను జాతికి అంకితం చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు."మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను. పునాది వేశాను.. ప్రాజెక్టును పూర్తి చేశానని సగర్వంగా చెబుతున్నాను. ఇది నా అదృష్టం. 30 ఏళ్ల క్రితం 1996లో ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశాను. 30 ఏళ్ల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశాను. నాడు చేసిన సంకల్పం.. నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం.. కొండలు వస్తే తొలిచి ముందుకెళ్లాం. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నాను. నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆర్థికంగా కష్టాలున్నా.. ఎక్కడా వెనకడుగు వేయలేదు. వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలను చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవవెలిగొండ సభ.. ప్రజల మధ్యలోకి వెళ్తూ కండువా తిప్పిన సీఎం చంద్రబాబఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. 2019లో గొడ్డలి పార్టీ రాకతో

వివరాలు2లో..

## కేబినెట్ విస్తరణకు కౌంట్‌డౌన్..

రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..



2లో

## మోదీ--పెజెష్కియాన్ భేటీ

- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మోదీ భేటీ
- యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి సమావేశం
- హర్మూజ్ జలసంధిపై చర్చ జరిగి ఉండొచ్చని అంచనా
- ఇరాన్ యుద్ధం కోరుకోవడం లేదన్న పెజెష్కియాన్



కిర్గిజిస్థాన్: రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసాఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా

డిసెంబర్ లో తెలంగాణ

## రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

TELANGANA RISING GLOBAL SUMMIT

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక పాలసీలపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రంలో పెట్టుబడులను భారీగా ఆకర్షించడంతో పాటు లక్షలాది ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఇండస్ట్రియల్ పాలసీ 2.0కు శ్రీకారం చుట్టింది. డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో కొత్త పాలసీలను ప్రకటించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే లైఫ్ సైన్సెస్ పాలసీ 2.0ను ప్రభుత్వం ప్రకటించింది. మరో తొమ్మిది కీలక పారిశ్రామిక రంగాలకు ప్రత్యేక పాలసీలను రూపొందించే పనిలో ఉందికీలక రంగాలకు ప్రత్యేక పాలసీలులాజిస్టిక్స్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రంగానికి ప్రత్యేక పాలసీ తీసుకురానుంది. ఫుట్‌వేర్, లెదర్, అప్పెరల్, లైఫ్‌స్టైల్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్

నష్టాల్లో ముగిసిన

## స్టాక్ మార్కెట్లు.

- 24,100 దిగువకు నిఫ్టీ
- 307 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 95 పాయింట్లు క్షీణించిన నిఫ్టీ
- ఐటీ, మెటల్ షేర్లలో అమ్మకాలు
- మిడ్‌క్యాప్ సూచీ 0.24 శాతం లాభం
- 0.74 శాతం పడిపోయిన స్మాల్‌క్యాప్ సూచీ



## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు...

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గంగాపరీ వాహక పశ్చిమ బెంగాల్, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీర ప్రాంతము, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతాలపై ఏర్పడిన నిన్నటి సుస్పష్టమైన అల్పపీడన ప్రాంతం సోమవారం కూడా అదే ప్రాంతంలో కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఎపి లో వర్షాలు పడతాయని అమరావతి వాతావ రణశాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, ఉత్తర కోస్తా, రాయలసీమలో రాబోయే మూడు రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -



50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని హెచ్చరించింది. వర్షాల క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. వర్షాల సమయంలో హోర్డింగ్స్, కరెంట్ స్తంభాల వద్ద ఉండవద్దని సూచించింది. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని, దీని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

పరిశ్రమల్లో 33%

## పచ్చదనం.. కీలక నిబంధన

రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తును అందించేందుకు సహకరించాలి
పారిశ్రామిక వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు



విశాఖలో మెగా హాస్పిటల్..

## ఏఐజీకి లోకేశ్ శంకుస్థాపన

- ఈ ప్రాజెక్టు ద్వారా 9 వేల మందికి ఉపాధి అవకాశాలు
- రెండు దశల్లో నిర్మాణం..
- 2028 నాటికి తొలి దశ పూర్తి
- ఒకే క్యాంపస్‌లో వైద్య సేవలు, శిక్షణ, పరిశోధన కేంద్రాలు



2లో

## విజయ్ టార్గెట్‌గా డీఎంకే సెటైర్..

- ఐరాస చీఫ్ కూడా అవుతారేమో
- విజయ్.. ఐరాస చీఫ్ కూడా అవుతారేమో .. డీఎంకే ఎద్దేవా
- 2029లో విజయ్ ప్రధాని అభ్యర్థి అంటూ టీవీకే ప్రచారం
- దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం
- మా పీఎం అభ్యర్థి రాహుల్ గాంధీనేనని స్పష్టం చేసిన కాంగ్రెస్



2లో

# కేబినెట్ విస్తరణకు కౌంట్‌డౌన్..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి సీఎం హాజరుకానున్నారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు అంశంపై కేంద్రంతో కీలక చర్చలు జరిపే అవకాశం ఉంది. ఇదే పర్యటనలో కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కేబినెట్ విస్తరణ, మంత్రివర్గంలో మార్పులపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకుంటున్నట్లు సమాచారం. కేబినెట్‌లో బీసీ నేతలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, గ్రేటర్ హైదరాబాద్‌కు ప్రాధాన్యం ఇచ్చే అంశంపైనా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేబినెట్ విస్తరణ లేదా మార్పులపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. సీఎం ఢిల్లీ పర్యటన అనంతరం మంత్రివర్గంపై స్పష్టత వచ్చే అవకాశముందన్న చర్చ జరుగుతోంది

# మోదీ--పెజెష్కియాన్ భేటీ

మొదటి పేజి తరువాయి

వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింబిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు.అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారులతర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు...

మొదటి పేజి తరువాయి

హెచ్చరికలు జారీ చేసింది. కాగా ఎపి లో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రానున్న కొద్ది రోజుల పాటు వర్షాలు ఇలాగే కొనసాగే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. మరోవైపు తెలంగాణలోనూ .... అల్పపీడనం ప్రభావంతో ఈరోజు ,రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడురోజులపాటు బలమైన ఉపరితల గాలులు 30 నుంచి 40 కి.మీ వేగంతో తెలంగాణ రాష్ట్రంలో వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

### 12 ఏళ్లకే రిటైర్మెంట్

# ఎవరీ మేజర్ రిషభ్..?

ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రపతి 'ఎయిడ్-డి-క్యాంప్' (ఌణజ) మేజర్ రిషభ్ సింగ్ సాంబ్యాల్ అంటే వెంటనే అందరూ గుర్తించకపోవచ్చు. కానీ ద్రౌపదీ ముర్ము అధికారిక కార్యక్రమాలు, పర్యటనల్లో ఆమె పక్కన కనిపించే ఆర్మీ అధికారి అనగానే వెంటనే గుర్తుపడతారు. సోషల్ మీడియాలో ఆయనకు ఉన్న క్రేజ్ అలాంటిది. తాజాగా ఆయన ముందస్తు పదవీ విరమణ చేయడం చర్చనీయాంశమైంది. 12 ఏళ్లపాటు సైన్యంలో పని చేసిన రిషభ్ వ్యక్తిగత కారణాలతో ఆర్మీని వీడినట్లు పేర్కొన్నారుఎన్‌డీఏ నుంచి రాష్ట్రపతి భవన్‌కు..32ఏళ్ల రిషభ్ 2014లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరారు. మిలిటరీ స్టడీస్, డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అభ్యసించారు. '4 పారా స్పెషల్ ఫోర్సెస్'లో పనిచేశారు. ఇందులో ప్రఖ్యాత 'బలిదాన్ బ్యాడ్జ్'ను పొందారు. 2021 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కెప్టెన్‌గా 'జాట్ రెజిమెంట్' దళానికి నాయకత్వం వహించారు. ఆ ఏడాది జాట్ రెజిమెంట్ ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్ ట్రోఫీని గెలుచుకోవడంతో రిషభ్ సింగ్ పేరు మార్మోగింది. అనంతరం 2023లో ఆయన రాష్ట్రపతి ఏడీసీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఆయన కెరీర్ కీలక మలుపు తిరిగిందిరాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో తరచూ కన్పించడం, ప్రొటోకాల్‌ను అనుగుణంగా భద్రతా విధులను సమర్థంగా నిర్వర్తించడంతో ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో రిషభ్ వైరల్‌గా మారారు. నెటిజన్లు ఆయనకు 'నేషనల్ క్రష్' అనే ట్యాగ్‌ను కూడా ఇచ్చారు. ఇప్పుడు ఉన్నట్టుండి ఆయన పదవి నుంచి వైదొలగడం నెట్టింట చర్చకు దారితీసింది. రిషభ్ రిటైర్మెంట్‌పై రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి వివరణ రాలేదు. అయితే, వ్యక్తిగత, కుటుంబపరమైన బాధ్యతల కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కరవు నేలపై కృష్ణమ్మ సిరులు..

మొదటి పేజి తరువాయి



వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టింది. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడింది. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి చెల్లింపులతో మోసం చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశామని డ్రామాలాడారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలి? ప్రధాని మోదీ సహాయం.. మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నాం. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర ఇది. 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్, నేనూ కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చాం. మాపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి అన్నీ ప్రయోజనాలేనీటి సమస్యకు పరిష్కారం.. నదుల అనుసంధానం.చేతగాకపోతే తప్పు లేదు.. చేశామని మోసం చేస్తేనే పెద్ద తప్పు. ఫేక్ మాటలు చెప్పేవారిని నిలదీయకపోతే అవే వాస్తవాలు అనుకుంటారు. ఆవేదనతో చెబుతున్నా.. ఫేక్ మాటలను సమర్థంగా తిప్పికొట్టాలి. నీటి సమస్యకు ఏకైక పరిష్కార మార్గం.. నదుల అనుసంధానం. నదుల అనుసంధానం జరగాలంటే.. ప్రధాని మోదీకే సాధ్యం. పోలవరం రాష్ట్రానికే జీవనాడి. పోలవరాన్ని 2027 మార్చి నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. రాబోయే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలో కూడా జరుపుకోబోతున్నాం. గోదావరి నీళ్లు కూడా నల్లమలసాగర్‌కు రావాలి. ఉత్తర భారత్‌లో నదుల అనుసంధానానికి అనేక సమస్యలు పరిష్కరించారు. దక్షిణ భారత్‌లో కూడా గోదావరి, కావేరి అనుసంధానం చేయాలి. గోదావరి నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. వృథాగా వెళ్లే నీటిని దారిమళ్లిస్తే సంపద సృష్టించొచ్చు. నదుల అనుసంధానంతో దేశం సుభిక్షంగా ఉంటుంది. ఎల్లుండే పోలవరం ఎడమకాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్తున్నాం. ప్రతి నీటిబొట్టును భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. నధుల అనుసంధానం జరిగితేనే మంచి భవిష్యత్తు ఉంటుంనల్లమలసాగర్ నుంచి ప్రతిఇంటికి కుళాయి ద్వారా నీరిస్తాం. సెప్టెంబర్‌లో రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్‌లో మార్కాపురాన్ని భాగం చేశాం. వెనుకబడిన ఈ ప్రాంతం పొరుగు జిల్లాలకు పోటీగా నిలుస్తుంది. వెలిగొండ తొలి దశతో ఆగము.. ఫేజ్ 2 కూడా 2028 నాటికి పూర్తి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రకు అందరూ సిద్ధమని సంకల్పించాలి. నాకు రాజకీయం అంటే ఎన్నికలు కాదు.. ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడం. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తా. నెక్స్ట్ ఎన్నికల కోసం కాదు.. నెక్స్ట్ జనరేషన్ కోసం పనిచేస్తా. నా ఊపిరి ఉన్నంత వరకు తెలుగు జాతి కోసం కష్టపడతా. అందరం కలిసి తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేదాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో పాటు ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో కీలక సూచీలు దిగువకు జారాయిసెన్సెక్స్ 307.24 పాయింట్లు నష్టపోయి 76,957.27 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 95.25 పాయింట్లు క్షీణించి 24,080.40 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా రంగాల సూచీలు మార్కెట్‌పై ఒత్తిడి పెంచాయి.మరోవైపు ఆటో, ప్రైవేట్ బ్యాంక్ రంగాలు కొంత మద్దతు అందించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.24 శాతం లాభపడగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.74 శాతం నష్టపోయిందిసమీప కాలంలో నిఫ్టీ 24,180-24,200 స్థాయుల వరకు స్వల్పంగా పుంజుకునే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఆ స్థాయుల వద్ద అమ్మకాల ఒత్తిడి ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. 24,200పై స్థిరంగా నిలిస్తే మరో 100 పాయింట్ల వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు. దిగువన 23,990 కీలక మద్దతు స్థాయిగా ఉంది. అది కిందికి జారితే మార్కెట్‌లో దిద్దుబాటు మరింత కొనసాగే అవకాశం ఉందని తెలిపారుఅమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు మదుపరుల్లో ఆందోళన పెంచాయి. దౌత్యపరమైన పరిష్కారంపై ఆశలు తగ్గడంతో ముడి చమురు ధరలు, ప్రపంచ బాండ్ ఈల్డ్స్ పెరిగాయి. దీంతో ఇంధన ఆధారిత ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లపై మళ్లీ ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి కంపెనీల ఆదాయాలపై ప్రభావం చూపొచ్చని నిపుణులు చెబుతున్నారు.

# డిసెంబర్ లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

మొదటి పేజి తరువాయి

డేటా సెంటర్లు, ఆటోమొబైల్ రంగాలకు కూడా ప్రత్యేక పాలసీలను రూపొందిస్తోంది. భారీ, మెగా పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాలీ సెంట్రిక్ ఇండస్ట్రియల్ గ్రోత్పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చనుందిజిల్లాలకూ పారిశ్రామిక వృదిపారిశ్రామిక అభివృద్ధిని హైద రాబాద్‌కే పరిమితం చేయకుండా జిల్లాలకూ విస్తరించాలన్నది ప్రభు త్వ లక్ష్యం. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలను పారిశ్రామిక వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతోంది. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు అదనపు ప్రోత్సాహకాలు అందించేలా కొత్త పాలసీల్లో ప్రత్యేక నిబంధనలు తీసుకురానుందిసెమీకండక్టర్లు, చిప్ డిజైన్‌పై ఫోకససెమీకండక్టర్లు, చిప్ డిజైన్ రంగాలకు భారీ ప్రోత్సాహకాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న చైనా ప్లస్ వన్ వ్యూహం ద్వారా ఏర్పడుతున్న అవకాశాలను తెలంగాణకు మళ్లించేలా పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక వ్యూహాన్ని రూపొందిస్తోందిడేటా సెంటర్లు, ఈవీ రంగాలకు ప్రాధాన్యడేటా సెంటర్ల ఏర్పాటుతో వాటికి అనుబంధంగా అభివృద్ధి చెందే ఇతర రంగాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాలు (ఌఎ), బ్యాటరీ తయారీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనుంది.2030 నాటికి భారీ పెట్టుబడుల లక్ష్యంకొత్త పారిశ్రామిక పాలసీల ద్వారా రాబోయే ఐదేళ్లలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి, పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# విశాఖలో మెగా హాస్పిటల్.. ఏఐజీకి లోకేశ్ శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.రూ.2,000 కోట్ల పెట్టుబడి, 9,000 ఉద్యోగాలు విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు.రెండు దశల్లో నిర్మాణం.. ప్రపంచ స్థాయి సేవలు హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలతో రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు.

ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం

శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్ సేవలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ)ను మంత్రి వీక్షించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు, ఏఐజీ వైస్ ఛైర్మన్ పీవీఎస్ రాజు, డైరెక్టర్ జీవీ రావు, సీఈవో సామ్ రిజ్వీ, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# విజయ్ టార్గెట్‌గా డీఎంకే సెటైర్.

తమిళనాడు: తమిళనాడు సీఎం విజయ్‌ను 2029 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి గా టీవీకే పార్టీ ప్రచారం చేస్తుండడం అక్కడి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రచారాలపై ప్రతిపక్ష డీఎంకే పార్టీ విమర్శలు గుప్పిస్తుండగా.. మిత్రపక్షమైన కాంగ్రెస్ సైతం వ్యతిరేకిస్తోంది. అసలేమైందంటే?టీవీకే సీనియర్ నేత, రెవెన్యూశాఖ మంత్రి కె.ఎ.సెంగోట్టైయన్ ఇటీవల తిరుప్పూర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ తాను ఎంజీఆర్, జయలలితతో కలిసి పనిచేశానని, విజయ్ (జవీ ఎఅయ్యిఎ) వారికి మించిన శక్తిగా ఉన్నారంటూ కొనియాడారు. ఆయన తమిళనాడుకే పరిమితం కారని, దేశాన్ని సైతం పాలిస్తారని వ్యాఖ్యానించారు. ఇటీవల టీవీకే (ఎఖ) చేసిన ఓ సర్వేలోనూ మోదీ, రాహుల్ గాంధీ తర్వాత ప్రధాని అయ్యే అవకాశం విజయ్‌కు ఉందని తేలింది. దీంతో టీవీకే నేతలు విజయ్‌ను భావి ప్రధానిగా అభివర్ణిస్తున్నారు. దీనిపై డీఎంకే (ఙవీఖ) కార్యదర్శి భారతి స్పందిస్తూ.. ఊహించుకోవడానికి హద్దుల్లేవు గనక వారు ఏమైనా అనుకుంటారంటూ విమర్శలు గుప్పించారు. విజయ్‌ను ఐరాస అధిపతిని చేస్తామని కూడా అంటారేమో అని ఎద్దేవా చేశారు.టీవీకే ప్రచారాన్ని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) సైతం తప్పుబట్టింది. 2029 ఎన్నికల్లో తమ అగ్రనేత రాహుల్ గాంధీ (ఞుష్ట్రబశ్రీ +ుఅఎష్ట్రఱ) ప్రధాని అభ్యర్థిగా నిలబడతారని.. టీవీకే ఆయనకు మద్దతు ఇవ్వకపోతే తమిళనాడు మంత్రివర్గం నుంచి వైదొలుగుతామని సీనియర్ నేత మాణికం ఠాగూర్ హెచ్చరించారు. ప్రతి సర్వే ప్రజాభిప్రాయాలను ప్రతిబింబించదని పేర్కొన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల విషయంలో తమ పార్టీకి స్పష్టమైన ప్రణాళిక ఉందన్నారు. విజయ్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎండీఎంకే (వీణవీఖ) సైతం ఈ వార్తలను వ్యతిరేకించింది. ఇండియా కూటమి తరఫున ప్రధాన మంత్రి అభ్యర్థిగా రాహుల్ గాంధీ మాత్రమే ఉంటారని తెలిపింది. ప్రధాని కావాలని విజయ్ ఆశిస్తారని కూడా తాము అనుకోవట్లేదని పేర్కొంది. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేయొద్దని టీవీకే నేతలకు సూచించింది.

### పరిశ్రమల్లో 33%

# పచ్చదనం.. కీలక నిబంధన



అమరావతి : రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు.పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం ద్వారా వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని పవన్ కళ్యాణ్ తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారుఅభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రివర్యులు అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పరిశ్రమల యాజమాన్యాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా విశాఖపట్నం వంటి నగరాలకు సమీపంలో ఉన్న పరిశ్రమలు ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేసి, పట్టణ ప్రజలు కాలుష్య ప్రభావానికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీ సిటీ, పరవాడ తదితర ప్రాంతాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలాలు (ూజ్జులు) కూడా 33 శాతం పచ్చదనాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రివర్యులు పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 5న సిజెపి నిరసన ప్రదర్శనకు సుప్రీం అంగీకారం

ఢిల్లీ: ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని తాము ఆశిస్తున్నామని పేర్కొంటూ, సెప్టెంబర్ 5న 'క్రాకోచ్ జనతా పార్టీ' పిలుపునిచ్చిన నిరసన ప్రదర్శనపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఉత్తర్వులు జారీ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్?స సమావేశం జరగనున్న నేపథ్యంలో శాంతిభద్రతల రీత్యా ఇండియా గేట్, సెంట్రల్ విస్టా సమీప ప్రాంతాలలో పెద్దఎత్తున విద్యార్థులు చేరడాన్ని నియంత్రించాలని ఈ పిటిషన్‌లో కోరారు. శాంతిభ్రదతలను నెలకొల్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులపై ఉంది. ఏది చట్టవిరుద్ధమో, ఏది అనుమతించదగినదో చెబుతూ పోలీసులు, విద్యార్థులు ఇరుపక్షాలు చట్టాన్ని గౌరవించి దానికి అనుగుణంగా ప్రవర్తించాలని ధర్మాసనం పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు బాగ్చి, వి.మోహనలతో కూడిన ధర్మాసనం, నీట్ నిరసనల సమయంలో పోలీసుల హింస ఆరోపణలను పరిశీలించడానికి తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి విచారణ కమిటీకి తన పిటిషన్‌ను సమర్పించాలని పిటిషనర్‌ను వేసింది.నీట్ పరీక్ష అవకతవకలకు వ్యతిరేకంగా 36రోజులు సిజెపి చేపట్టిన ఆందోళనను విరమించుకోవాలని జూలై 25న కేంద్రం చర్చలు జరిపింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,01, 2026
www.trinetnews.com

## కోటప్పకొండ అభివృద్ధికి రూ.40 కోట్ల అంచనాలు... అటవీ శాఖ అనుమతులు వచ్చి ఐదేళ్లయినా నిధుల కోసం పడిగాపులు! ఎన్నికల బహిష్కరణకు ప్రజల హెచ్చరిక

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

**పల్నాడు:** పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండకు ఇవాళ సోమవారం కావడంతో భక్తులు తండాపతండాలుగా తరలివచ్చారు. త్రికోటేశ్వర స్వామి, బాలకోటేశ్వర స్వామి, పాత కోటేశ్వర స్వామి, పాపనాశుడు స్వామివారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. అయితే, భక్తులు కొండపైకి చేరుకోవడానికి రోడ్డు మార్గం మరియు మెట్ల మార్గం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఐదేళ్లుగా అటవీ శాఖ అనుమతులు ఉన్నా మంజూరు కాని నిధులు:** పుట్టకాడ నుంచి కొండపైకి వెళ్లే రోడ్డు మార్గం, విద్యుత్ మార్గం, తాగునీటి సౌకర్యం మరియు మెట్ల మార్గం అభివృద్ధి కోసం సుమారు రూ. 40 కోట్ల భారీ అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించారు. వీటికి సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ (అటవీ శాఖ) నుంచి అధికారిక అనుమతులు వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. దీనివల్ల పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయి, కేవలం దాతల విరాళాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. ఆలయానికి వచ్చే భారీ ఆదాయాన్ని ప్రభుత్వం ఏంచేస్తోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ - ఎన్నికల బహిష్కరణకు**



**పిలుపు:**ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖల అధికారులు స్పందించి, కోటప్పకొండ అభివృద్ధికి రూ. 40 కోట్లు తక్షణమే కేటాయించాలని భక్తులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే రాబోయే పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పూర్తిగా బహిష్కరించి, ఓట్లు కూడా వేయమని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కోటప్పకొండ సాక్షిగా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## పల్నాటి రణాన్ని ఆపాలని ఆ తల్లి ఆరాటపడింది.. కారంపూడి అంకమ్మ తల్లి చారిత్రక విశేషాలు!

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

**కారంపూడి:**

తెలుగు చరిత్రలో అంతులేని విషాదాన్ని, వీరత్వాన్ని మిగిల్చిన ప్రసిద్ధ పల్నాటి యుద్ధం నేపథ్యంలో ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాంతం కారంపూడి. బ్రహ్మనాయుడు నాయకత్వంలో పల్నాటి రాజ్య రక్షణ కోసం జరిగిన ఈ భీకర సంగ్రామాన్ని నివారించడానికి నాటి కాలంలో దివ్యశక్తులు కూడా ఎంతగానో ప్రయత్నించినట్లు స్థానిక ఇతిహాసాలు చెబుతున్నాయి. ఆ మహా సంగ్రామ వేళ యుద్ధాన్ని ఆపేందుకు సర్వశక్తులు ఒడ్డి, భక్తులను కంటికి రెప్పలా కాపాడేందుకు దివి నుంచి భువికి దిగివచ్చిన దివ్య స్వరూపమే శ్రీ అంకమ్మ తల్లి.

**బ్రహ్మనాయుడి కాలంలో అమ్మవారి రాక:**

పల్నాటి చరిత్రలో బ్రహ్మనాయుడి అడుగుజాడలతో ముడిపడి ఉన్న కారంపూడి నేలపై గ్రామ దేవతగా, రక్షక శక్తిగా అంకమ్మ తల్లి ఆవిర్భవించారు. పల్నాటి సీమలో కల్లోల పరిస్థితులు తలెత్తిన సమయంలో, ప్రజలను మరియు యోధులను కష్టాల నుంచి గట్టెక్కించడానికి ఆ తల్లి ఇక్కడ కొలువుదీరినట్లు నమ్ముతారు. యుద్ధ వాతావరణం ముంచుకొస్తున్న తరుణంలో ఈ ప్రాంత ప్రజలకు అంకమ్మ తల్లి ధైర్యాన్ని అందించడమే కాకుండా,




రాబోయే ముప్పులను ముందుగానే హెచ్చరిస్తూ దివ్య సంకేతాలు ఇచ్చారు.

**యుద్ధాన్ని ఆపేందుకు అమ్మవారి విఫలయత్నం:**మాచర్ల మరియు కారంపూడి పరిసర ప్రాంతాల్లో రాజుల మధ్య పగలు రాజుకుంటున్న తరుణంలో, రక్తపాతం జరగకుండా చూడాలని అంకమ్మ తల్లి తపించారు. ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు, యుద్ధ వినాశనాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించేందుకు ఆ తల్లి అనేక విధాలుగా ప్రయత్నించారు. యుద్ధం జరిగితే పల్నాటి నేల సర్వనాశనం అవుతుందని, ఇరువర్గాల వీరులు నేలకొరుగుతారని హెచ్చరిస్తూ అంకమ్మ తల్లి దివ్య ప్రయత్నాలు చేసినప్పటికీ, కాలం నిర్ణయించిన రణాన్ని ఎవరూ ఆపలేకపోయారు. రాజుల



అహంకారం, కక్ష సాధింపు ధోరణుల ముందు ఆ తల్లి శాంతి ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు యుద్ధం జరిగి తీరినా, ఆ పోరులో ప్రాణాలు కోల్పోయిన వీరుల ఆత్మలకు శాంతి చేకూర్చడంలోనూ, ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సుభిక్షంగా ఉంచడంలోనూ అంకమ్మ తల్లే ప్రధాన శక్తిగా నిలిచారు. నేటికీ కారంపూడిలో వెలసినఅంకమ్మతల్లిని దర్శించుకుంటే సకల విపత్తులు తొలగిపోతాయని, భక్తుల కొంగు బంగారమై ఆ తల్లి కాపలాగా ఉంటుందని పల్నాటి ప్రజల గట్టి నమ్మకం.

## స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిటిషన్ - రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. రాష్ట్రంలో అక్టోబర్ నెలాఖరు నాటికి స్థానిక ఎన్నికలను పూర్తి చేయాలనిరాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) న్యాయపోరాటానికి సిద్ధమైంది.

రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ముగిసి, తుది ఓటర్ల జాబితా వెలువడే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను నిలిపివేయాలని కోరుతూ వైసీపీ తరఫున ఆ పార్టీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పాత ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికలకు వెళ్లడం వల్ల కొత్తగా అర్హత సాధించిన లక్షలాది మంది యువత తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆ పార్టీ తన పిటిషన్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

మరోవైపు, స్థానిక పోరును ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్న వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్‌కు దిశానిర్దేశంచేస్తూనే మరోపక్క న్యాయపరమైన మార్గాల ద్వారా ఎన్నికల షెడ్యూల్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక ఎన్నికల అంశంపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువరించనుందనేదానిపై రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి.. ఓయూలో ఆదివాసీ విద్యార్థి ఫోరం కొవ్వొత్తుల ప్రదర్శన..

**రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్.**
**నిందితుడు ఎండీ. సనావుల్లను ఎంకౌంటర్ చేయాలి...**

తార్నాక, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:

తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసీ యువతి శిరీష మృతి ఘటనపై ఆదివాసీ విద్యార్థి ఫోరం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. శిరీష మృతి ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్



చేశారు. ఘటనకు కారణమైన వారెవరైనా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. తీవ్ర విషాదంలో ఉన్న శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు రూ.కోటి నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శిరీష మృతికి కారణమని ఆరోపిస్తున్న బైక్ మెకానిక్ ఎండీ. సనావుల్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని ఫోరం నేతలు హెచ్చరించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, గతంలో ఇతర ఘటనల్లో జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్లను ప్రస్తావించారు. సనావుల్లను ను తక్షణమే పోలీసులు ఎంకౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అప్పా నాగేశ్వరరావు, కొండ నాగేశ్వరరావు, బాలు నాయక్, ప్రొఫెసర్ కాశీమ్, ఆదివాసీ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మడావి అజయ్, గౌతమ్, శివగణేష్, రాజశేఖర్, బండి శేకర్, భావన, శిరీష, కె.వినోద్, అజయ్, సొందె అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ నగర్ పెద్దచెరువు వద్ద దెబ్బతిన్న మ్యాన్ హోల్స్ కు మరమ్మత్తులు..

**ఇందిరానగర్‌లో డ్రైనేజీ రివర్స్ సమస్యకు పరిష్కారం చూపాలి..**
**అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు..**

నాచారం, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:

హెచ్ఎంటీ నగర్ పెద్దచెరువు ఇందిరానగర్ వైపు చెరువు కట్ట పక్కన ఉన్న ట్రంక్ లైన్ మ్యాన్ హోల్స్ దెబ్బతినడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకలతో పలు మ్యాన్‌హోల్స్ మూతలు ధ్వంసమయ్యాయి. కొన్ని పూర్తిగా కూలిపోవడంతో ఇందిరానగర్‌లో డ్రైనేజీ నీరు రివర్స్ వచ్చే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకెళ్లారు.



దెబ్బతిన్న మ్యాన్ హోల్స్ ను పరిశీలించి, పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు నిర్మాణాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి డ్రైనేజీ రివర్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యపై స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే జలమండలి ఈడీ పంకజతో మాట్లాడారు. మ్యాన్ హోల్స్ లోని పూడిక తొలగింపు, అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసీ లోగో ఆవిష్కరణ..

**-654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 3 జోన్లు, 14 సర్కిళ్లు, 74 వార్డులతో కార్పొరేషన్..**
**-ప్రజలకు మెరుగైన సేవలు, ఆధునిక మౌలిక వసతులే లక్ష్యంగా ముందుకు..**

అంబర్ పేట్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:

నూతనంగా ఏర్పాటైన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) అధికారిక లోగోను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం అంబర్‌పేట్ స్టేడియంలో ఆవిష్కరించారు. కార్పొరేషన్ ప్రత్యేకత, పట్టణ అభివృద్ధి, ప్రజా సేవలు, భవిష్యత్ దిశను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ లోగో ఎంఎంసీకి అధికారిక ప్రతీకగా నిలవనుంది.




తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పట్టణ పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైంది. మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీ నగర్ జోన్లుగా విభజించి, 14 సర్కిళ్లు, 74 వార్డులతో కార్పొరేషన్ విస్తరించింది. 2026 ఫిబ్రవరిలో టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్‌ను కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేసింది. పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంపై ఎంఎంసీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో ఆధునిక, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన నగరంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. సీఎం చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ ఎంఎంసీ పరిపాలనా చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు.

## బాపట్ల: వైభవంగా కంబాల రంగయ్య సత్రం పునఃప్రారంభం



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

బాపట్ల పట్టణం భీమవారిపాలెంలో నెలకొన్న చారిత్రాత్మక, ప్రతిష్టాత్మకమైన కంబాల రంగయ్య సత్రం నేడు సోమవారం ఉదయం 10 గంటలకు అత్యంత వైభవంగా పునఃప్రారంభం కానుంది.నాటి కాలంలో అంటే 1937వ సంవత్సరంలో దాత కంబాల రంగయ్య పేద ప్రజల సంక్షేమం, బాటసారుల వసతి సౌకర్యం కోసం ఈ సత్రాన్ని ఎంతోముందుచూపుతోనిర్మించారు.అయితేకాలక్రమేణా ఈభవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ పరిస్థితిని గమనించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్పందించి, సుమారు రూ. 56 లక్షల సొంత నిధులను వెచ్చించి ఈ సత్రాన్ని నేడు సరికొత్త హంగులతో సర్వాంగ సుందరంగా పునర్నిర్మించారు.చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఈ భవనం భవిష్యత్తులో పట్టణ ప్రజల వివిధ సేవా కార్యక్రమాలకు, సామాజిక వేడుకలకు ప్రధాన వేదికగా నిలవనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

పేదలకు చేరాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారిపట్టకుండా,రేషన్‌మాఫియాఆటకట్టించేందుకు రాష్ట్రప్రభుత్వంఅత్యంతకీలకమైనమరియుసాహసోపేతమైన ముద్రణావిధానానికిశ్రీకారంచుట్టింది.ఇప్పటివం కు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ, వాటి మూలాలను కనుగొనడం అధికారులకు తలనొప్పిగా మారుతుండేది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం సరికొత్త సాంకేతికతకు పెద్దపీట వేసింది.

క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ విధానం: ఇకపై ప్రతి రేషన్ బియ్యం బస్తాకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ట్యాగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ఎక్కడైనా అక్రమంగా రేషన్ బియ్యం పట్టుబడితే, ఆ బస్తా ఏ డీలర్‌కు కేటాయించబడింది, ఏ ప్రాంతానికి చెందినది అనే పూర్తి వివరాలు క్షణాల్లో వెలుగులోకి వస్తాయి.




అధికారుల పర్యవేక్షణ: పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు స్వయంగా ఈ క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించడం దీని ప్రాధాన్యతను తెలియజేస్తుంది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల పర్యవేక్షణలో ఈ వ్యవస్థ పకడ్బందీగా అమలవుతోంది.

డీలర్ల బాధ్యత – స్కానింగ్ ప్రక్రియ: రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసే ముందు, డీలర్లు తప్పనిసరిగా ఆ బస్తాలకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇది పంపిణీలో పారదర్శకతను పెంచడమే కాకుండా, అక్రమాలకు పాల్పడే మధ్యవర్తులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుంది.

రాష్ట్రవ్యాప్త అమలు: కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ విధానాన్ని విస్తరించాలనిప్రభుత్వంనిర్ణయించడంఅభినందనీయం దీని ద్వారా అర్హులైన ప్రతి కార్డుదారుడికి ప్రభుత్వం అందించే బియ్యం నూటికి నూరు శాతం నేరుగా మరియు పారదర్శకంగా అందుతుంది.

## జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘ నూతన అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన: బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ భోగ శ్రావణి

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘశీ నూతన అధ్యక్ష మరియు కార్యవర్గప్రమాణస్వీకారమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ కి మరియు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి




ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, ఆముద రాజు, కాశెట్టి తిరుపతి మరియు వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుని కృపాకటాక్షాలు మెండుగా ప్రసరించాలి..!ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

దేవాలయాలు మన సంస్కృతి ప్రతిబింబాలని రాయికల్ మేడిపల్లి భీమారం మండలాలకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమికోన్నత, ఆదర్శ, కస్తూర్బా తదితర పాఠశాలలో జాతీయ భాష హిందీ బోధన చేసే పండితులు అన్నారు. పాఠశాల సముదాయం సమావేశంలో భాగంగా సోమవారం భోజన విరామ సమయంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చారిత్రాత్మక కట్టడం గుడికోట ను సందర్శించి ఆనాటి శిల్పకళా వైభవాన్ని కొనియాడారు. జీవకళ ఉట్టి పడేలా శిల్పాలు చెక్కిన శిల్పులు ధన్యులని పేర్కొన్నారు.దాదాపు ఏడు శతాబ్దాల క్రితం క్రీ.శ.1305 లో త్రికూటాలయం వంటి కళాఖండాన్ని నిర్మించిన లకుమాదేవి కృషిని ప్రస్తుతించారు. ఆమె అజరామర కీర్తిని పొందారని అన్నారు.

ఈ కార్యక్రమంలో హిందీ రిసోర్స్ పర్సన్స్ తిరు కోవెల నారాయణ మేనేని నీలిమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూరగాయల సురేష్, మల్లేశం, రమేష్, గంగాధర్, స్వప్న, సుజాత, పద్మ, యశోద తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల యావర్ రోడ్డుకు ఇకనైనా మోక్షం ఎప్పుడు?

**- ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న విస్తరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారా!!**

**- తక్షణమే పనులు ప్రారంభించి.. ప్రజల ఇబ్బందులు తొలగించాలి జనసేన నాయకులు బెక్కం జనార్దన్**

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డు విస్తరణ సమస్యకు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజావాణిలో జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకుడు బెక్కం జనార్దన్ జిల్లా కలెక్టర్‌ను కోరారు ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు

యావర్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో నిత్యం వాహనదారులు, పాదచారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాహనాల రాకపోకలు పెరగడంతో తరచూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడటంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా ఉందన్నారు ఈ విషయంలో ఎమ్మెల్యే సంజయ్



కుమార్ ఎప్పుడు మాట్లాడిన యవరు రోడ్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీని శంకుస్థాపన చేస్తామని అనడం సంవత్సరలు గడుస్తున్నాదని ఆయన విమర్శించారు

రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ, ఆస్తుల తొలగింపు, పరిహారం తదితర అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడం, ప్రభావిత ఆస్తుల యజమానులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించడం, అవసరమైన నిధులు కేటాయించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు పక్కన ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ నియంత్రణకు తాత్కాలిక చర్యలు చేపట్టాలని సూచించారు.

ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న యావర్ రోడ్డు సమస్యను అత్యవసర ప్రజా సమస్యగా పరిగణించి, పనులకు గడువు నిర్ణయించి త్వరితగతిన పూర్తి చేయాలని బెక్కం జనార్దన్ డిమాండ్ చేశారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రజల్లో ఆగ్రహం, అక్రమాలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్.

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశం మరోసారి ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని... అక్రమంగా నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలుపలుచోట్ల వినిపిస్తున్నాయి. అక్రమరవాణానుపూర్తిగాఅరికడతామనిఅధికారులుప్రకటించినప్పటికీ...నేలస్థాయి పరిస్థితులు మారడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక బలమైన ముఠాలు పనిచేస్తున్నాయనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై ఎలాంటి రాజకీయ లేదా అధికార ఒత్తిళ్లకు తావు లేకుండా సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారితో పాటు వారికి సహకరించే వ్యక్తులపై కూడా



చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రేషన్ బియ్యం నిజమైన లబ్ధిదారులకు చేరేలా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చాలని, గోదాములు, రవాణా మార్గాలు, నిల్వ కేంద్రాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు సూచిస్తున్నారు. అక్రమ రవాణా నిరోధానికి ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకుశాశ్వతపరిష్కారం లభిస్తుందని అభిప్రాయం.

# జగిత్యాల ప్రజావాణిలో పలు సమస్యలపై 53 వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు.

జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ

పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను





ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53,ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా భవన్ (హైదరాబాద్) ముఖ్య మంత్రి ప్రజావాణి, జగిత్యాల జిల్లా ప్రజావాణికి సంబంధించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే ప్రజావాణి వరకు పరిష్కరించాలని లేని యెడల దరఖాస్తుదారులకు తగిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం " నేత్రదానం - శ్రేష్ఠ దానం" కార్యక్రమంలో భాగంగా 41వ నేత్రదాన



పక్షోత్సవాలు ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించబడునని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం తరఫున నేత్రదానాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మార్చాలని, మరణానంతరం మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపులేని ఇద్దరు వ్యక్తులు జీవితంలో వెలుగును నింపవచ్చని ఇది మనిషి చేయగల అత్యంత గొప్పదనం ఒకటి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగజ్యోతి తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఉపాధ్యాయుల బృందం





ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ధర్మపురి లో జగిత్యాల జిల్లా అధ్యక్షులు కటుకమ్ నరేందర్, వారి సోదరి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగజ్యోతిలతల్లిఇటీవలమృతిచెందినసందర్భంగా,.... అలాగే రేచపల్లి లో జిల్లా ఉపాధ్యాక్షులు సందే రాజేందర్ గారి తల్లి ఇటీవల మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది.రూపీపీటీ రాష్ట్రాధ్యక్షులు ఎండీ . అబ్దుల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు దండే రాజేందర్ గార్లతో జగిత్యాల జిల్లాలో సంఘం కార్యకలాపాల గూర్చి చర్చించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, రాష్ట్ర సహాధ్యక్షులు సొల్లేటి లక్ష్మీనారాయణ వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# నూక పెల్లి రాజ్ కుమార్ క్యాన్సర్ బాధితుడికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సాయం రిటైర్డ్ ఉద్యోగి శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే ప్రశంస

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, గుట్కా, తంబాకు వంటి ప్రాణాంతక అలవాట్లకు దూరంగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ దాతల సహకారంతో సమకూర్చిన రూ.40,000 ఆర్థిక సాయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా క్యాన్సర్ బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూకపల్లికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ, పీఈటీ స్కాన్



తదితర వైద్య పరీక్షల ఖర్చులకు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గుర్తించిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ చొరవ తీసుకున్నారని తెలిపారు. దాతల సహకారంతో పాటు తను కొంత మొత్తం కలిపి రూ.40,000 జమ చేసి, తన చేతుల మీదుగా బాధితుడికి ఇప్పించడం చాలా అభినందనీయమని ఎమ్మెల్యేకొనియాడారు.వైద్యం ఎంతో ఖరీదైనదవుతున్న ఈ రోజుల్లో, గుట్కా, తంబాకు నమలడం వల్లనే నోటి క్యాన్సర్లువిపరీతంగాపెరుగుతున్నాయనిఒకడాక్టర్‌గాప్రజలనుహెచ్చరించారు.ఆపదలోఉన్నబాధితుడినిఆదుకునేందుకుముందుకొచ్చిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ని , సహకరించిన దాతలందరికీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జగిత్యాలలో సంచార జాతుల విముక్తి దినోత్సవాల సందర్భంగా వారి అభివృద్ధికి పథకాల అమలు చేయాలని- సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు చశీద రమేష్ డిమాండ్

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా సంచార జాతుల విముక్తి దినోత్సవ కార్యక్రమం కలెక్టర్ కాంప్లెక్స్ లో జిల్లా వెనుకబడిన తరగతుల కార్యాలయం అధికారి జయరాజ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు చంద రమేష్ హాజరై మాట్లాడుతూ సంచార జాతులకు విముక్తి జరిగిన మాట వాస్తవమే కానీ వారికి అభివృద్ధి పథకాలు ఏ ప్రభుత్వం అందించలేదని ఈ విషయాన్ని కూడా గ్రహించాలని అధికారులను కోరారు ఇప్పటికైనా సంక్షేమ పథకాలు సంచార జాతుల వారికి ఏర్పాటు చేయాలని వారి అభివృద్ధి జరిగితే ఎంతో బాగుంటుందని ఈ సందర్భంగా చశీదా రమేష్ అన్నారు ఈ కార్యక్రమానికి పలువురు సంచారజాతుల





వారు హాజరయ్యారు

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కాశిరవీందర్ మాతృమూర్తి కట్కామ్ లక్ష్మి మరణిస్తే ఆమె పార్థిక దేహానికి.. పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తల్లి కట్కం లక్ష్మి మరణిస్తే ఆమె పార్తిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

తన వెంట జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్లవాణి భర్త శ్రీనివాస్, రాయికల్ సింగిల్ విండో అధ్యక్షులు ఏన్గు మల్లారెడ్డి, రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,సిశీగని రమేష్, ఇంతియాజ్, మత్స్య శేఖర్, వాసం రాజేందర్,మ్యాకల సత్యనారాయణ వెంటఉన్నారు

# మతిస్థిమితం లేని మాటలు మాట్లాడడం!వయసు పెరిగిన కొద్దీ విషశీ చిమ్మడమేనా!! మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆని విమర్శించిన... జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ప్యాకేజీ మాటలుమాట్లాడుతున్నారు.ప్రజల సంక్షేమం కోసం పని చేస్తే ప్రైవేట్ లిమిటెడ్ అనడమా...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్సీ గా ఉండి ఏం అభివృద్ధి చేశారు చెప్పాలి.2008 లో శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ కాలని నీ ఏనాడు పట్టించుకోలేదు.ఎవరిది అభివృద్ధి,ఎవరిది అణచివేత దోరణి అన్నది జగిత్యాల ప్రజలు అందరికీ తెలుసు.అన్ని నియోజకవర్గాలకు 1500 డబల్ ఇండ్లు మంజూరు చేస్తే ఎందుకు నిర్మించలేదు.జగిత్యాల లో 4500 ఇండ్ల నిర్మాణం లో నా పాత్ర ప్రజలకు తెలుసు.కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్ వివాదం విషయంలో జీవన్ రెడ్డి అనుచరులు మున్సిపల్ లో ఉన్నపుడు ఇచ్చిన అనుమతులు కాదా.జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిమాటలుద్వేషపూరితంగాఉన్నాయి.కానీవిమర్శలాలేవు.

కార్యకర్తలను కాదని కేసీఆర్ ను చాటుగా కలిసి జీవన్ రెడ్డి,ప్యాకేజీ మాటలు మాట్లాడుతున్నారు.

గత10ఏండ్లుకేసీఆర్ ను తీవ్రంగా విమర్శించి,కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు.ముఖ్యమంత్రినీ నన్ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనడం విడ్డూరంగా ఉంది.ప్రజల కోసం పని చేసినందుకా!! ప్రైవేట్ లిమిటెడ్ అనడం!!!

జీవన్ రెడ్డి ఇందిరమ్మను తిడుతూ రాజకీయాలు చేశారు.ఇంటికి ఇందిరా భవన్ అని పేరు పెట్టారు.

జీవన్ రెడ్డి కి నచ్చునివారిని తిడుతూ రాజకీయాలు చేయడం ప్రజలందరికీ తెలుసు.2008 లో ఇందిరమ్మ కాలని శంకుస్థాపన చేసి వారిని మర్చిపోతే

17 ఏండ్ల తర్వాత నేను పట్టించుకున్నా...ఇండ్లు కట్టినా.ప్రభుత్వం తో కలిసి పని చేస్తేనే అర్బన్ హౌసింగ్ కాలని కి 34 కోట్లు మంజూరు అయ్యాయి.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మేము డబల్ బెడ్ రూమ్ ఇండ్ల



మౌలిక సదుపాయాలు కల్పించలేదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక మీరు ఎమ్మెల్సీ గా ఉండి 8 నెలలు ఏం చేశారు...ఉగాదికి బూరెలు తినిపిస్తా అని కాలని వాసులతో అన్నారు ఏమైంది.రాష్ట్రంలో అత్యధిక డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కేసీఆర్ ఇచ్చారు అది సత్యం.వాగు దాటిన తర్వాత తెప్ప తగలేసి మాటలు నాకు రావు.

ఎప్పుడైనా ఇందిరమ్మ కాలని గురించి నిధులు కావాలని కేసీఆర్ ను కోరారా?కాంట్రాక్టర్లు కమిషన్ ఇప్పుడు 15 శాతం గతంలో 4 శాతం అంటే ఎవరిని అంటున్నారు.కేసీఆర్ 4 శాతం తీసుకున్నట్ట...వయసు పెరిగి ఇష్టారీతిన మాట్లాడుతున్నారు.మెడికల్ కాలేజీ ఏర్పాటులో నా ప్రయత్నం ఉంది.తెలంగాణ లో మెడికల్ కాలేజీ ఆసుపత్రి నర్సింగ్ కాలేజీ ఒక దగ్గర ఉన్న ఏకైక జిల్లా జగిత్యాల.334 వైద్యులు 366 సిస్టర్ లు730పడకల ఆసుపత్రి శాంక్షన్ అయ్యాయి.కాంగ్రెస్ ప్రభుత్వం లో 8 నెలలు ఎమ్మెల్సీ గా ఉండి మీరు ఏం చేశారు?నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో ఉన్నాయి.కొన్ని పూర్తి అయ్యాయి.2 వేల ఇండ్లు మంజూరు అయ్యాయి.

200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు త్వరితగతిన జరుగుతున్నాయి.

విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.గొల్లపల్లి రోడ్డులో మహిళా డిగ్రీ కలశాల ను ఎమ్మెల్సీ గా ఉండి పట్టించుకోలేదు.తాటిపల్లి చల్గల్ లిఫ్ట్ పనులు పరిస్తితి ఏంటి.ప్రతి పనిని విమర్శించాలంటే గతంలో చేసిన పనుల పై పూర్తి చిట్టా ఉంది.కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్ విషయం లో జీవన్ రెడ్డి అనుచరులు మున్సిపల్ లో ఉన్నపుడు ఇచ్చిన అనుమతులు కాదా.జగిత్యాల సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తున్నామని అన్నారు.గత 4 ఏండ్లు లో కాంట్రాక్టర్ లు బిల్లులు రాకనే పనులు చేయలేదు.సీనియర్ నాయకులు వారి హయాంలో అభివృద్ధి కన్నా అణచివేతలకే ప్రాధాన్యం ఇచ్చారు.మాజీ జెడ్పీ చైర్మన్ పై విజిలెన్స్ కేసు పెట్టించారు.

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని భూ కబ్జా దారు అన్నారు.కేసీఆర్ ను దశాబ్ద కాలం తిట్టారు.అవన్నీ మర్చిపోయారా.అన్ని నియోజకవర్గాలకు 1500 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేసీఆర్ మంజూరు చేస్తే. నేను 4500 నిర్మించామని ప్రజలకు తెలుసు.ఎక్కడా 1500 లో సగం కూడా డబల్ ఇండ్ల నిర్మాణం చేయలేదు అని గుర్తు చేశారు.

జగిత్యాల ప్రజలకు సేవ చేయాలనే రోజు భూమిపూజ చేస్తున్నాం...తుఫిడీసీ నిధులు గత ప్రభుత్వం మున్సిపల్ లో డిపాజిట్ చేయకనే పనులు ప్రారంభం కాలేదు.పాత బస్టాండ్ పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ బంక్ విషయం లో నేను ఆలస్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ఏడాది లో ఎమ్మెల్సీ గా ఉండి మీరు ఏం చేశారు,మంత్రి గా ఉన్నపుడు ఎందుకు చేయలేదు.

ఎన్ని విమర్శలు చేసినా జగిత్యాల లో అభివృద్ధి ఆగదు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య సీనియర్ నాయకులు బండ శంకర్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు,పిట్ట ధర్మరాజు, ,మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, నాయకులు కప్పల శ్రీకాంత్, రామకృష్ణ రెడ్డి, మ్యానపురి మహేష్,నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు

దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలుసహకారం అందించాలని సూచించారు.



# ఓటింగ్ వెరిఫికేషన్‌పై తీవ్ర ఆందోళన పట్టణంలో ఒక్కటే కేంద్రం ఉండటంతో ఓటర్ల అవస్థలు

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



చిలకలూరిపేట:ఓటింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ తీవ్ర గందరగోళం మధ్య సాగుతోంది. ఈ ప్రత్యేక ప్రక్రియలో భాగంగాతమఓట్లుగల్లంతుకావడంతో,వాటివివరాలనుసరి చూసుకునేందుకు,జాబితాలోపేర్లనుపరిశీలించుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాధితుల సౌలభ్యం కోసం అధికారులు చిలకలూరిపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలోని పాఠశాలలో ఒక ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.అయితే, పట్టణం మొత్తం మీద కేవలం ఒక్కటే కేంద్రం ఉండటం, నగరంలోని అన్ని ప్రాంతాల ఓటర్లు ఒకే చోట ఈ ప్రక్రియను నిర్వహించుకోవాల్సి రావడంతో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. పట్టణ నలుమూలల నుండి ఓటర్లు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా అక్కడికి చేరుకుంటుండటంతో కేంద్రం వద్ద భారీగా రద్దీ ఏర్పడుతోంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి రావడంతో వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర అష్టకష్టాలు పడుతున్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు, మున్సిపల్ యంత్రాంగం స్పందించి వార్డుల వారీగా ప్రత్యేక కేంద్రాలను లేదా అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, తద్వారా ఓటర్ల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# జగిత్యాల సత్యసాయి సేవా సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ఉచిత అన్నదాన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



జగిత్యాల సత్యసాయి సేవా సమితి సత్యసాయి నిత్య అన్నదాన సేవా ట్రస్ట్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి నిత్యాన్న ప్రసాద సేవా పథకం (రోగుల సహాయకులకు ఉచిత అన్న ప్రసాదం)
పదవ వార్షికోత్సవం సందర్భంగా హాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి,సహాయకులకు అన్న ప్రసాదం స్వయంగా వడ్డించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,లు పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ,ఆర్ఎంఒ డా. విజయ్ రెడ్డి,రాజు,సత్య సాయి ట్రస్ట్ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారనికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన.

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాలా జ్యోతి,లక్ష్మన్, మున్సిపల్ చైర్మన్ సమీన్ల వాణి డిసిసి అధ్యక్షుడు గాజింగి నందయ్య**

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026




జగిత్యాల పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
సమావేశానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు గజ్జంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమతాల శ్రీనివాస్, తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి భోగ శ్రావణి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల నటశేఖర్ పాటు నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు అతిథులు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా
అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ, వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యులందరినీ కలుపుకొని వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.
మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. నూతన కార్యవర్గం వ్యాపారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు కస్తూరి శశిధర్, అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మానుపల్లి శ్రీనివాస్, గుండేటి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సాముల నరేష్, సహాయ కార్యదర్శులు అనుమల్ల శ్రీనివాస్, శిరిపురం నాగభూషణం, కోశాధికారి గుండేటి ప్రసాద్ పాటు కార్యవర్గ సభ్యులు చౌటపల్లి నరేష్, అలుసు రాంప్రకాశ్, ఎద్దెపల్లి రాజేంద్రప్రసాద్, గట్టు జలేందర్, ఆడెపు శ్రీనివాస్, పీరాల రాంప్రసాద్ మరియు గౌరవ సలహాదారులు మంచాల రంగోపాల్, బట్టి శంకర్‌రావు, భోనగిరి రమేష్, అల్లే చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు, పట్టణ వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ అధికారులపై ఆవేదన వ్యక్తం చేసిన గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం







త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోనీ ప్రైమరీ స్కూలు లో ఉన్నటువంటి గదులలోకి,సోమవారం నాడు పాము రావడం జరిగిందనీ గ్రామ సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది. వారు వెంబడే ప్రైమరి స్కూల్ కి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా స్కూల్ భవనం ఎన్నో ఏళ్లుగా శిథిలా వ్యవస్థకు గురి కావడం జరిగింది.ఇట్టి గదిలలోకి పాములు, తేళు ,,మరియు బండ చిలుకలు అనే విషపురుగులు రావడం జరుగుతుంది. అని గతంలో కూడా ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయురాలు మరియు అంగన్వాడీ టీచర్స్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగింది.. సర్పంచ్ ఈ సమస్యపై మండల అధికారులకు ఎన్నోసార్లు విన్నపించుకున్నా కూడా మండల అధికారులు పట్టించుకోవడంలేదని రాంపూర్ గ్రామ సర్పంచ్ మండల విద్యా వ్యవస్థ అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు.. ఇట్టి సమస్యలపై మరియు స్కూల్లో చిన్న చిన్న విద్యార్థులు చదువుకుంటున్నారు.వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇప్పటికైనా తలకొండపల్లి విద్యా వ్యవస్థ అధికారులు వెంటనే స్పందించి,శిథిలా వ్యవస్థకు




గురైన భవనమును కూల్చి వేయడానికి అనుమతి ఇచ్చి ఇట్టిసమస్యనుపరిష్కరించగలరనిసర్పంచ్తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం-యాదవ్,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పావని,అంగన్వాడీ టీచర్లు పద్మ,లక్ష్మీదేవి,ఆయాలు సునీత,నాగమణి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని

**- ఏఈ పనేంద్ర ని కలిసి వినతిపత్రం అందజేసిన చీరాల డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు,**
**- విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నమన్న కాలనీవాసులు**

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వాసులు విద్యుత్ శాఖ ఏఈని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలోని ఇళ్లకు ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ వినియోగంలో అనేక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఇంటికి ప్రత్యేకంగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు ఇబ్బందులు పడకుండా అధికారులు స్పందించి విద్యుత్ మీటర్ల ఏర్పాటు, సరఫరా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసుల వినతిని పరిశీలించిన ఏఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం దాస్ రమేష్ గౌడ్, మధు, గణేష్, లక్ష్మయ్య, గోపాల్, రాహుల్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో వేలూరు గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదానికి గురైన ఎనిమిది మంది బాధ్యతలకు ప్రభుత్వం ద్వారా 10 లక్షల చొప్పున 80 లక్షలు శాంక్షన్ చేయించిన ప్రతిపాటి రేపే వారి కుటుంబాలకు చెక్కులు అందజేత వారి కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉంటామంటున్న ప్రత్తిపాటి



త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు బర్తడే ఫంక్షన్ కి వెళ్లి వస్తూ అడ్డరోడ్డు సెంటర్లో ప్రమాదవశాత్తు స్పాట్లో ఏడు మంది చనిపోవడం జరిగింది ఈరోజు గుంటూరు జిజిహెచ్ లో మరొకరు మరణించడం జరిగింది.
మొదట యాక్సిడెంట్ జరిగిన తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి చనిపోయిన బాధ్యత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ గవర్నమెంట్ ద్వారా రావాల్సిన నష్టపరిహారం చెల్లిస్తామని వారికి విలువైన హామీ ఇచ్చిన ప్రత్తిపాటి.సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎన్నో విధాలుగా ప్రయత్నం చేసి ఈరోజు ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం గవర్నమెంట్ ద్వారా అందించే విధంగా మాట్లాడి సహాయం చేసిన ప్రత్తిపాటి.
ఈ చనిపోయిన కుటుంబాల వారిని కొంతమంది వైసీపీ మూసుకు వేసుకొని ఎమ్మార్పీఎస్ అంటూ కొంతమంది స్వార్థపరులు పక్కదారి పట్టించారు అయినా కానీ ప్రతిపాటి ఎక్కడ వెనకడుగు వేయకుండా గవర్నమెంట్తో మాట్లాడి పోరాడి ఆ కుటుంబానికి అండగా ఉండే విధంగా 10 లక్షలు నష్టిపరహారం చెల్లించటం జరుగుతుంది రేపే చెక్కులు పంపిణీ జరుగుతుంది.నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన నియోజకవర్గం కోసం పుట్టిన నాయకుడు ప్రత్తిపాటి ఉన్నాడు అనే మాటకి నిలువెత్తు రూపం ఇంతకన్నా ఉదాహరణ ఏమి కావాలి.

# ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్ సౌకర్యం పై రాస్తారోకో

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ఆదర్శ మోడల్ స్కూల్ (కల్లూరు) కు వెళ్ళే సుమారు 300 మంది విద్యార్థులకు కేవలం రెండు బస్సులను కేటాయించారు.ఈరోజు కేవలం ఒక్క బస్సు మాత్రమే రావడంతో గతంలో కూడా ఈ విషయమై బీజేపీ ఆధ్వర్యంలో మెమొరాండం ఇచ్చినాగానీ ఎటువంటి ఫలితం లేకుండా పోవడంతో విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ వద్ద విద్యార్థులతో కలిసి బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్ బైటాయించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా అనూప్ రావు మరియు కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ సంఘీభావం తెలిపి స్థానిక ఎస్ ఐ శ్యాం రాజ్ సహకారంతో డిపో మేనేజర్ ను పిలిపించి సమస్యపై చర్చించడం జరిగింది. ఎస్ ఐ సమక్షంలో ప్రతి రోజు 3 బస్సులను క్రమం తప్పకుండా




నడపాలని డిమాండ్ చేయడంతో తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలియజేయడంతో రాస్తారోకో విరమించడం జరిగింది. దీనికి సహకరించిన ఎస్ ఐ శ్యాం రాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోలోర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

త్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి శర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు తానూర్ మండలం కోలోర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి.సాయి కిరణ్, ఐపీఎస్. సీఐ రవీందర్ నాయక్ పాల్గొని గ్రామ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియమాలు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
అలాగే రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకుతావులేకుండా నిర్వహించుకోవాలని, ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తానూర్ ఎస్సై షేక్ జుబేర్, లోకేశ్వరం ఎస్సై.ప్రదీప్, ముధోల్ ఎస్సై పర్సిస్తో పాటు 3 ఏ ఎల్ ఎస్లు, 2 హెడ్ కానిస్టేబుళ్లు మరియు 18 మంది పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.
కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలకు సంబంధించి










మొత్తం 70 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. వీటిలో 64 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లు ఉన్నాయి.
ప్రజలతో నిరంతరం సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అధికారులు తెలిపారు.

## 'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026





ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి ప్రధాన కూడలిలోని యాంౘ్ర కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లి'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'లిను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బ్యాంకు సిబ్బంది, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంకు సేవలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జీలుగుమిల్లి ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోల్డ్ లోన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా బ్యాంకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నమ్మకమైన సేవలు అందిస్తూ బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వ్యాపారులు, రైతులు, చిరు ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహకారం అందించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

జీలుగుమిల్లి ప్రాంతంలో మరిన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు ఏర్పడి స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి తోడ్పడే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ తాణికొండ రాము, సీబీఎం దొడ్డ సాయి కిరణ్, మేనేజర్ ముదిగొండ సుదర్శన్, సిబ్బంది అనూష, వంశీ, అజయ్, లక్ష్మణ్, భార్గవ్, కూటమి నాయకులు రూపా సత్యనారాయణ, చిర్రి నాగరాజు, కుంజా రమేష్, ధనుంజయ్, నాలి శ్రీనివాస్, యాంౘ్ర శేఖర్, మద్దాల రమేష్, గద్దే సుబ్రహ్మణ్యం, కక్కిరాల శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంతంలో నిరంతర నిఘా, క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని ఆదేశం

### జిల్లా స్థాయి తీర భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

నెల్లూరు జిల్లాలో తీరప్రాంత భద్రతను మరింత పటిష్టం చేసి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు జిల్లా స్థాయి తీర భద్రతా కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అమలులో ఉన్న తీర భద్రతా ఏర్పాట్లు, తీరప్రాంత నిఘా, గస్తీ నిర్వహణ, మత్స్యకారుల పడవల గుర్తింపు, ధృవీకరణ తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తీరప్రాంతంలో నిరంతర నిఘా, సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని, క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద కదలికలు లేదా కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం లభించిన వెంటనే సంబంధిత శాఖలు, భద్రతా సంస్థలతో పరస్పరం చర్చించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవాలన్నారు.

మత్స్యకారుల పడవల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుంచి పడవలు అక్రమంగా జిల్లాలోకి ప్రవేశించకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. తీరప్రాంతంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

తీర భద్రతకు సంబంధించిన వివిధ శాఖలు, అమలు సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, పరస్పరం సమాచారాన్ని వేగంగా పంచుకుంటూ సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై అవసరమైన తదుపరి చర్యలు చేపట్టి, తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పోలీస్ శాఖ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, మత్స్యశాఖ, డీడబ్ల్యుఎంఏ, పంచాయతీరాజ్ శాఖ, కస్టమ్స్ శాఖ, కృష్ణపట్నం పోర్ట్, ఇంటెలిజెన్స్ బ్యూరో, స్టేట్ పోర్ట్స్ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్ తదితర శాఖలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

DIPRO, IKPR, NLR స్టేట్ పోర్ట్స్ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్ తదితర శాఖలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఎర్రచందనం, కరివేపాకు, మామిడి తదితర వివిధ రకాల మొక్కలను నాటారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా . న్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ విద్యార్థులసభ్యులసహకారంతోమొక్కలను సమకూర్చారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మరియు కళాశాల పూర్వ విద్యార్థి ఏనుగుల చైతన్య మురళి గారి సహకారంతో కూడా మొక్కలను పంపించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. కళాశాల ఆవరణను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేఎల్ కృష్ణ రావు , సీనియర్ సీనియర్ లెక్చరర్ వల్లినాథ్ , కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, పి.వి. రమణ, ఎ. శ్రీనివాసరావు, గోంతిన రమేష్ నాయుడు, పి.డి. రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంచింది.

## గుడివాడ అగ్నిమాపక శాఖకు రూ.75 లక్షల విలువైన అడ్వాన్స్డ్ వాటర్ టెండర్ ఫైర్ వాహనం...నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- అద్దేపల్లి కాంప్లెక్స్ ప్రమాద సమయంలో ఎదురైన ఇబ్బందులను గమనించి అదనపు వాహనం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాము....**

**- ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న ఫైర్ సిబ్బంది సేవలను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**- అత్యవసర సమయాల్లో ప్రతి ఒక్కరూ 112కు సమాచారం ఇవ్వాలి....**

**- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర...**

**- పి-4 ద్వారా అగ్నిమాపక శాఖకు మరిన్ని వనరులు సమకూరేలా కృషి చేస్తా....**

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



గుడివాడ అగ్నిమాపక శాఖ కార్యాలయానికి నూతనంగా మంజూరైన రూ.75 లక్షల విలువైన అడ్వాన్స్డ్ వాటర్ టెండర్ ఫైర్ వాహనం సోమవారం అందుబాటులోకి వచ్చింది. నూతన వాహనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు.

ముందుగా అడ్వాన్స్డ్ ఫైర్ వాహనం పనితీరు, ప్రత్యేకతలను అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జై ఆంజనేయులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది వినియోగించే వివిధ యంత్ర పరికరాల పనితీరును స్వయంగా ప్రదర్శించి చూపించారు.

వివిధ ప్రమాద ఘటనలు, ప్రకృతి విపత్తుల సమయంలో గుడివాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్లకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను ఎమ్మెల్యే రాము తిలకించారు.

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాద సమయాల్లో ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడుతూ ఎమ్మెల్యే రాము వారిని అభినందించారు.

అనంతరం అగ్నిమాపక శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే రాము మొక్కలు నాటారు. ఏడీఎఫ్ఓ జై ఆంజనేయులుతో కలిసి ప్రభుత్వం అందించిన గమ్ బూట్స్, హెల్మెట్లను అగ్నిమాపక శాఖ సిబ్బందికి అందజేశారు. అనంతరం నూతన అడ్వాన్స్డ్ ఫైర్ వాహనం డెమో ప్రదర్శనను ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నాయకులు తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ముందుగా స్పందించే శాఖల్లో అగ్నిమాపక శాఖ ముందు వరుసలో ఉంటుందని, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఫైర్ సిబ్బందిఅందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, భవనాల ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి అనేక సందర్భాల్లో అగ్నిమాపక సిబ్బంది తక్షణమే స్పందించి రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి ప్రజలకు అందించే సహాయం ఎనలేనిదని కొనియాడారు.

ప్రమాదం జరిగిన సమయంలో ఒక్కో నిమిషం ఎంతో విలువైనదని, సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించడం వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన నెంబర్ 112 అని ఎమ్మెల్యే రాము సూచించారు. ఆపత్కర పరిస్థితుల్లో 112కు సమాచారం అందిస్తే పోలీస్, అగ్నిమాపక, వైద్య తదితర అత్యవసర సేవలను సమన్వయంతో అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు అత్యవసర నంబర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.

గుడివాడ అగ్నిమాపక శాఖకు ఇప్పటికే మంచి యంత్ర సామాగ్రి అందుబాటులో ఉందని, అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరింత ఆధునిక పరికరాలు అవసరమని ఎమ్మెల్యే రాము అన్నారు. శాఖ నుంచి అవసరమైన అదనపు యంత్ర సామాగ్రి వివరాలతో కూడిన నివేదికలను పరిశీలించి, పి-4 ద్వారా అందుబాటులో ఉన్న వనరులతో సాధ్యమైనంత మేరకు వనరుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గుడివాడలో అగ్నిమాపక శాఖకు మరో అధునాతన వాహనం అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే రాము తెలిపారు.

పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు తక్కువ సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

అనంతరం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జై ఆంజనేయులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనలు, కృషి ఫలితంగానే గుడివాడకు ఈ అధునాతన ఫైర్ వాహనం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇటీవల అద్దేపల్లి కాంప్లెక్స్‌లో జరిగిన ప్రమాద సమయంలో గుడివాడలో ఒకే ఫైర్ వాహనం ఉండటంతో ఎదురైన ఇబ్బందులను ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు.

అదే సమయంలో గుడివాడకు అదనంగా మరో ఫైర్ వాహనం అవసరమని ఎమ్మెల్యే రాము సూచించారని, ఆయన చొరవతో ప్రభుత్వం నుంచి నూతన వాహనం మంజూరైందన్నారు. ఐదువేల లీటర్ల నీటి సామర్థ్యంతో పాటు అనేక ప్రత్యేకతలు కలిగిన ఈ అడ్వాన్స్డ్ వాహనం అందుబాటులోకి రావడంతో గుడివాడ అగ్నిమాపక శాఖ సామర్థ్యం మరింత పెరిగిందని జై ఆంజనేయులు తెలిపారు.

కొత్త వాహనం అందుబాటులోకి రావడంతో గుడివాడలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు, అత్యవసర ఘటనల్లో కూడా మరింత వేగంగా, సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఇప్పుడు ఉన్న వాహనం కంటే ఈ అడ్వాన్స్డ్ వాహనం రెండింతల అదనపు శక్తితో పనిచేస్తుందని ఆంజనేయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్ మ్యాన్ యోగానంద్, ఐఎఫ్ లు బివిడి ప్రసాద్, వై ఎల్ కుమార్ ,గోవర్ధన్ రెడ్డి, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,పోలాసి ఉమా, బొంబాయి శ్రీను, పొట్లూరి కృష్ణారావు, కంచనపల్లి సుబ్రమణ్యం, బ్రహ్మయ్య,కోడూరు ప్రభు, గడ్డం ప్రకాష్ దాస్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గురువు అంటే పాఠం చెప్పేవారు మాత్రమే కాదు..

**- జీవితాన్ని నేర్పే తీర్చి దిద్దే మార్గదర్శి**

**- నిదర్శనం చల్లా వెంకట ఆదినారాయణ**

**- ఎంఈఓ శామ్యూల్ జాన్**

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026







ఉదయం మొదలయ్యేది పాఠశాలతో.. రోజు ముగిసేది విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచనలతో.. ఉపాధ్యాయుడి జీవితం సాధారణ ఉద్యోగంలా కనిపించినా.. దాని వెనుక ఎంతో బాధ్యత దాగి ఉంటుంది. తరగతి గదిలో పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు సరైన దిశ చూపించడం ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత. విద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావించే అరుదైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఒక విద్యార్థి మంచి స్థాయికి ఎదిగినప్పుడు.. ఆ విజయానికి తన బోధన కూడా కొంత కారణమైందనే సంతృప్తి గురువుకు దక్కుతుంది.

సమయపాలన.. ఆరోగ్యకరమైన జీవనశైలి

ఉపాధ్యాయుడికి సమయపాలన ఎంతో ముఖ్యం. ఉదయాన్నే పాఠశాలకు చేరుకోవడం, తరగతులకు సిద్ధం కావడం, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, పాఠ్య ప్రణాళికను రూపొందించడం వంటి పనులతో రోజు బిజీగా సాగుతుంది. ఇంత బిజీ షెడ్యూల్‌లోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అవసరం. తగిన నిద్ర, సమతుల ఆహారం, రోజువారీ వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు ఉపాధ్యాయుడి జీవనశైలిలో భాగం కావాలి.

విద్యార్థులతో అనుబంధమే ప్రత్యేకం ఉపాధ్యాయుడి జీవనశైలిలో విద్యార్థులతో అనుబంధం ప్రత్యేకమైనది. కేవలం మార్కుల కోసం కాకుండా.. విద్యార్థి వ్యక్తిత్వ వికాసం కోసం పనిచేసే గురువు ఎప్పటికీ గుర్తుండిపోతారు.

ఈ జాబితాలో చల్లా వెంకట ఆదినారాయణ మాస్టర్ సరిగ్గా సరితూగుతారని మొగల్తూరు ఎంఈఓ 2 సామ్యూల్ జాన్ అన్నారు. నేను వద్ద విద్యాబుద్ధులు పొందిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించారని భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో నిలవాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఆదినారాయణ మాస్టర్ కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని ఏదైనా అనుకుంటే సాధించేవరకు వెనక్కి తగ్గరని అన్నారు. ఈయన సేవలు లైన్స్ క్లబ్ సేవలకు సమానంగా ఉన్నాయని గుంటపల్లవ పాలెం ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఆదినారాయణ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక మంచి మాట.ఒక చిన్న ప్రోత్సాహం.ఒక సరైన సలహా. విద్యార్థి జీవితాన్ని మార్చగలవు. అందుకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు.. జీవిత పాఠాలు నేర్పే మార్గదర్శి. తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ వృత్తి నిజంగా ఒక జీవనశైలి ఒక బాధ్యత ఒక సేవ. అని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు ఆదినారాయణ మాస్టర్ రిటర్న్ గిఫ్ట్ బహుకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ మాస్టర్ మాట్లాడుతూ నాకు సేవ చేసే అలవాటు ఉంది కానీ ఇతరులతో సేవ చేయించుకోవడం తనకు చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండదని అందువల్ల ఈ కార్యక్రమానికి ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి ధనుంజయరావు, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్, కొల్లాటి ఏడుకొండలు గ్రామ పెద్ద, స్కూల్ హెడ్ మాస్టర్ పెంకే త్రినాధరావు, గుడాల తాతారావు ప్రధాన కార్యదర్శి, ఆనంద్, లక్ష్మణ్ కుమార్, మదన్ మోహన్, బాల బాలాజీ, వినాయక, డీఈవో కాశీ విశ్వేశ్వర రావు, సూర్య ప్రకాష్, సీతారత్నం అంగన్వాడి టీచర్, దివ్యకృప విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వాకా రమేష్ హఠాన్మరణంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి దిగ్భ్రాంతి..!!

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026





రోడ్డు ప్రమాదంలో మనుబోలు యాక్ట్ రిపోర్టర్ వాకా రమేష్ దుర్మరణం మనుబోలు నుంచి సొంతూరు గ్రామమై న రామదాసుకండ్రిగకు వెళ తుండగా రోడ్డు ప్రమాదానికి గురవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.ఎప్పుడూ నవ్వుతూ కనిపించే రమేష్ చిన్నవయస్సులో కానరాని లోకాలకు చేరడం బాధాకరం ఆయన అన్నారు.వార్తల సేకరణలో ఎంతో ఉత్సాహంగా పనిచేసే రమేష్ మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేని విషయమాని. అలాగే రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానమన్నారు

# సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం మండల పరిధిలోని చిన పర్లపాయ తండా నందు రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు సేవలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లెలన్నీ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, నర్రా గుర్వారెడ్డి, సంజీవరెడ్డి, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, కొర్ర రవింద్రనాయక్ , వడితె కొండా నాయక్, కొర్ర బాలు నాయక్, వడితె ధనుంజయ నాయక్, కొర్ర మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు శ్రీ శ్రీ భీమలింగేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన సప్త భజనలు.

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



ఆలూరులో ప్రతిసంవత్సరం శ్రావణ మాసం మూడవ సోమవారం నిర్వహించే సప్తభజన కార్యక్రమం, సోమవారం ఆలూరు పట్టణం కోట వీధిలో వెలసిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అత్యంత భక్తి శ్రద్దల తో ప్రారంభమైంది. ఈసందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో కళకళ లాడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం, క్షీరాభిషేకం, బిల్వార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిలేహాల్ మల్లికార్జున స్వామి (మల్లప్ప తాత) ఆధ్వర్యంలో ఉదయం గంగి పూజ, కలశ పూజ, మహా మంగళ హారతి వంటి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి మహా మంగళ హారతి కార్యక్రమం అనంతరం భక్తుల బృందం సప్త భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో శివ రుద్ర స్వామి గైరహాజరు కాగా ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి, యుగంధర్ స్వామి, గ్రామ భక్తాదులు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్ర గౌడ్, బసవరాజ్ గౌడ్, గజేంద్ర గౌడ్, కిషోర్, ఈశ్వర్ గౌడ్, పొగాకుల మల్లికార్జున గౌడ్, పరమేష్ గౌడ్, మల్లన్న గౌడ్, అంగడి మల్లికార్జున, గుండన్న, ఆంజనయ్య తదితర గ్రామ పెద్దలు భక్తాదులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...
## ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ..



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తోందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు బాసర మండలంలోని దొడాపూర్, కిర్గుల్–బి, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.దోడాపూర్ గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమిపూజ చేశారు. అనంతరం కిర్గుల్–బి గ్రామంలో రూ.45 లక్షలతో చేపట్టనున్న మహిళా సమైక్య సంఘ భవనం, గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.అనంతరం బాసర మండల కేంద్రంలోని పాపహరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాసరలో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్‌నుముఖ్యఅతిథిగాహాజరైప్రారంభించారు.కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు శిఖం భూమిని రక్షించండి
## -మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పిప్రి గ్రామస్తులు

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూమిని గ్రామంలోని గంగపుత్ర సంఘ సభ్యులు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం మండల ప్రజావాణిలో పిప్రి గ్రామస్తులు ఎంపీడీవో రామకృష్ణ,కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పిప్రి గ్రామస్తులు మాట్లాడుతూ.. పిప్రి పెద్ద చెరువుకు సంబందించిన సుమారు నాలుగు రకరాల శిఖం భూమిని గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అక్రమంగా వేలంపాట నిర్వహించి కొన్నేండ్లుగా పంట సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు.అదేవిధంగా ఎమర్జెన్సీ వర్క్ప్ ప్రొసీడింగ్ పేరిట ఇటీవల రెండు నూతన తూములను నిర్మించడం జరిగిందని వాటిని కూడా ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయాలని అందులో ఇష్టారీతిన ఇసుక బస్తాలను వేస్తూ గంగపుత్ర సంఘ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేపట్టి శిఖం భూముల ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలని కోరారు. చెరువు శిఖం భూమిని అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటూ అదేవిధంగా ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన తూముల ధ్వంసానికి పాల్పడ్డ గంగపుత్ర సంఘ సభ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు...

# ప్రజావాణిలో ఫోన్లకే ప్రాధాన్యం..!
## తానూర్‌లో అధికారుల తీరుపై ప్రజల అసంతృప్తి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తానూర్‌లో ఆశించిన స్థాయిలో సాగలేదని పలువురు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలతో అధికారులు సరిగా మాట్లాడకుండా ఫోన్లలో నిమగ్నమై ఉన్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు వినడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని, ఇలాంటి కార్యక్రమాల్లో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ఈ అంశంపై దృష్టి సారించి, మండల స్థాయిలో ప్రజావాణి సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గోడపూర్‌లో ఘనంగా అన్నా భౌ సాఠే 106వ జయంతి వేడుకలు
## సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం

**-అన్నా భౌసాఠే ఆశయాలను కొనసాగించాలి..**
**ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

కుబీర్ మండలం గోడపూర్ గ్రామంలో సాహిత్య సామ్రాట్, సామాజిక ఉద్యమకారుడు అన్నా భౌ సాఠే 106వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అన్నా భౌ సాఠే అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ముందుగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అన్నా భౌ సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే తన రచనలు, కవితలు, సాహిత్యం ద్వారా బడుగు, బలహీన వర్గాల్లో సామాజిక చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. సామాజిక అసమానతలపై పోరాటానికి ఆయన రచనలు స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అన్నా భౌ సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**అన్నా భౌ సాఠే ఆశయాలను కొనసాగించాలి: సర్పంచ్ దత్త హరి పటేల్**

గోడపూర్ గ్రామ సర్పంచ్ దత్త హరి పటేల్ మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే సమాజంలోని



అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు, ఆయన రచనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అన్నా భౌ సాఠే చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకోవడం ద్వారా ఆయన సేవలను, ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే అవకాశం కలిగిందన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**అన్నా భౌ సాఠే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి: చంద్రబన్ గణపతి**

ఎమ్మార్పీఎస్ గోడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే కేవలం గొప్ప సాహితీవేత్త మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల జీవితాలను తన రచనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన సామాజిక చైతన్యవేత్త అని అన్నారు. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం, హక్కులపై అవగాహన కల్పించిన మహనీయుడని కొనియాడారు.

అన్నా భౌ సాఠే ఆశయాలను నేటి యువతకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని, సమాజంలో వివక్షకు తావులేకుండా సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నా భౌ సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని చంద్రబన్ గణపతి తెలిపారు.

**ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ముఖ్య అతిథులను ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దత్త హరి పటేల్, ఉప సర్పంచ్ రాందాస్ మూల, ఉప సర్పంచ్ వగమరే రాందాస్, ఉప సర్పంచ్ గణపత్, గోడపూర్ మాజీ సర్పంచ్ ఆనందరావు పటేల్, డిగంబర్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత, కుబీర్ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ అహ్మద్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి, గైక్వాడ్ గంగాధర్, నామత్కర్ దిగంబర్, మండల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్నా భౌ సాఠే అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీత డాక్టర్ చారికి ఘన సత్కారం

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కే.పీ. చారిని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. వృత్తిపరంగా ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవా అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ చారికి అభినందనలు తెలియజేస్తూ వాసవి క్లబ్ సభ్యులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు డాక్టర్ కే.పీ. చారికి మెమొంటో అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ కే.పీ.



చారి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైద్య వృత్తిని సేవా దృక్పథంతో నిర్వహిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డుతో సత్కరించడం మాచర్ల ప్రాంతానికి గర్వకారణమన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ చారి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని వాసవి క్లబ్ సభ్యులు కోరుతూ అభినందనలు తెలిపారు.

వాసవి క్లబ్ సభ్యులకు డాక్టర్ కేపీ చారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 204ఏ అసిస్టెంట్ గవర్నర్ మేడ నాగేశ్వరావు, రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, జోన్ చైర్మన్ భవనారి సత్యనారాయణ, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు చుండూరు సత్యనారాయణ, వాసవి క్లబ్ మాడుగుల అధ్యక్షురాలు జయలక్ష్మి, తిరివీధుల వెంకట నాగేశ్వరావు, విశ్వనాధుని శివ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హ్యాట లో అహో రుద్ర,వీరభద్ర వైభవంగా నంది కోలోత్సవం.

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి నందికోలోత్సవ కార్యక్రమం అశేష భక్త జనుల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం రాత్రి నుండే శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో భక్తాదులు స్వామి వారికి విశేష పూజలు,భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున గ్రామ శివారులో వెలసిన బావి వద్ద గంగమాత పూజ నిర్వహించారు. అహో రుద్ర..వీరభద్ర..అంటూ శ్రీ వీరభద్రేశ్వర స్వామి వేషాధారణలో ఇద్దరు ప్రవచనాలు చెబుతూ,



శాస్త్రాలు గుచ్చుతూ గ్రామ పురవీధుల గుండా నందకోలోత్సవాన్ని ఎతుకుని యువకులు ఆడుతూ దేవాలయానికి చేరుకున్నారు. ఆలయ పూజారులు పంపయ్యస్వామి,రాజ య్యస్వామిల ఆధ్వర్యంలో మూడురోజుల పాటు దేవాలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, మహామంగళారతి తదితర ప్రత్యేక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుండి గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత... మళ్లీ ఒక్కచోట
## సీకేఎం స్నేహబంధానికి చిరునామాగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

మూడు దశాబ్దాల కాలం... మారిన జీవితాలు... వేర్వేరు ప్రాంతాలు... అయినా చెక్కుచెదరని స్నేహం! వరంగల్‌లోని ప్రముఖ సీకేఎం డిగ్రీ కళాశాలలో 30 సంవత్సరాల క్రితం (1996– బీఎస్సీ –మ్యాథ్స్ ) కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు హనుమకొండలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో సమ్మేళనం ఆద్యంతం సందడిగా, ఆప్యాయంగా సాగింది.చాలా సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, కళాశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పట్లో చేసిన చిలిపి పనులు, సరదా సంఘటనలు, తరగతి గదిలో జరిగిన ఆసక్తికర ఘటనలను గుర్తుచేసుకుంటూ నవ్వుల్లో మునిగిపోయారు. ఒకప్పుడు కలిసి తిరిగిన స్నేహితులు... నేడు ఎక్కడెక్కడో స్థిరపడినా తమ మధ్య ఉన్న అనుబంధం మాత్రం మారలేదని ఈ సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది.

స్నేహం కోసం.. యూకే నుంచి!



ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం పూర్వ విద్యార్థి సాంబమూర్తి ప్రత్యేకంగా యూకే నుంచి రావడం. కేవలం స్నేహితులను కలుసుకునేందుకు, మూడు దశాబ్దాల నాటి జ్ఞాపకాలను మళ్లీ పంచుకునేందుకు ఆయన యూకే నుంచి హనుమకొండకు రావడం తోటి మిత్రుల్లో ఆనందాన్ని నింపింది. సాంబమూర్తిని స్నేహితులు ఆప్యాయంగా పలకరించి, ఆయన రాకపై సంతోషం వ్యక్తం చేశారు.

“కాలం మారినా.. దూరాలు పెరిగినా.. స్నేహం మాత్రం చెరిగిపోదు” అన్న మాటలకు ఈ సమ్మేళనం నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. అప్పటి విద్యార్థి జీవితం నుంచి నేటి వరకు సాగిన తమ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఒకరి యోగక్షేమాలను మరొకరు తెలుసుకున్నారు. పాత మిత్రులంతా కలిసి ఫొటోలు దిగుతూ, సరదాగా గడుపుతూ తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.

మూడు దశాబ్దాల తర్వాత కలిసిన స్నేహితుల ముఖాల్లో కనిపించిన ఆనందం.. గతాన్ని గుర్తుచేసుకున్న కళ్లలో మెరిసిన జ్ఞాపకాలు.. స్నేహబంధాన్ని మరోసారి సజీవం చేసిన ఆత్మీయ పలకరింపులు.. ఈ సమ్మేళనాన్ని ఓ మధుర జ్ఞాపకంగా మార్చాయి. కార్యక్రమాన్ని మిత్రులు సమ్మయ్య, స్వామి, సంజయ్, నారాయణరెడ్డి సమన్వయ పరచగా ఈ కార్యక్రమంలో మిత్రులు రాయిపెల్లి.యాకయ్య, బాసాని శ్రీనివాస్ ,వెంకట్, అశోక్ ,శ్రీనివాస్, రాజు, వరప్రసాద్, చంద్రయ్య, రమేష్ కుమార్ బంగారు బాబు రఘు రాజ్ కుమార్ రమేష్ రెడ్డి తదితరులు మొత్తం 25 మంది మిత్రులు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో విశేషం.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ముత్యాల సునీల్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

వేల్పూర్ మండల కేంద్రంలోని భువనేశ్వరీ లావణ్య ఇందిరమ్మ ఇల్లును బాల్కొండ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి పేద వాడి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు రంగు అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్..



33 కేసుల్లో ఒకే ముఠా హస్తం.. ఏడుగురు అరెస్ట్‌లి230 కిలోల రాగి తీగ, నాలుగు బైకులు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

భైంసా సబ్ డివిజన్ పరిధిలో గత ఎనిమిది నెలలుగా వరుసగా జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ తెలిపారు. సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన పిడికి గణేష్, ఘోగరే దీపక్, గంటలవాడ సాయినాథ్, గజానంద్, నక్కలవాడ్ గణేష్, భైంసా పట్టణానికి చెందిన పిట్లోళ్ల పోశెట్టి, ఓ మైనర్ బాలుడు ముఠాగా ఏర్పడి ట్రాన్స్‌ఫార్మర్ లు చోరీకి పాల్పడుతున్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ముధోల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 33 ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. ముధోల్ పోలీస్‌స్టేషన్‌లో 8, తానూర్‌లో 11, కుభీర్‌లో 4, బాసరలో 3, భైంసా టౌన్‌లో 3, భైంసా రూరల్‌లో 2, కుంటాలలో 2 కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 230 కిలోల రాగి తీగ, నాలుగు బైకులు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కర్నూలు జిల్లా కృష్ణగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనిఖీ.



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

క్రిష్ణగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని తరగతి గధులతో పాటు విద్యార్థులకు కలిపిస్తున్న మౌలిక వసతులను ఎంపీ బస్తి పాటి నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతం రిజిస్టర్లను తనిఖీ చేసి బడికి రాని పిల్లల గురించి ఆరా తీశారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎంపీ బస్తిపాటి నాగరాజు పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు... పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు నగదను అందజేస్తానన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమైన ఎంపీ బస్తిపాటి నాగరాజు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు సమస్యలను ఉపాధ్యాయులు ఎంపీ బస్తిపాటి నాగరాజు దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దిక్కుతోచని స్థితిలో ఇద్దరు మహిళలు.డ్రీమ్ ఇండియా హోమ్‌కు సురక్షితంగా చేర్చిన చిలకలగూడ పోలీస్ స్టేషన్




ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆచూకీ తెలియకుండా తిరుగుతున్న ఇద్దరు మహిళలను పోలీసులు రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. వీరిలో సుమారు 70 ఏళ్ల వయస్సున్న వృద్ధురాలు తన పేరు బాలమణి అని మాత్రమే చెబుతూ, ఇతర వివరాలేవీ వెల్లడించలేకపోతోంది. మరొక మహిళ తన పేరు వడ్డే గోవిందమ్మ (55), భర్త పేరు వెంకటప్ప అని, స్వస్థలం కేవీ రంగారెడ్డి జిల్లా జింగుర్తి మండలం అని పేర్కొంటోంది తప్ప కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు చెప్పలేకపోతోంది.దీంతో చిలకలగూడ సీఐ వలిశెట్టి రామకృష్ణ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ ఆ ఇద్దరినీ సికింద్రాబాద్‌లోని డ్రీమ్ ఇండియా హోమ్ ఆశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు. వీరి ఆచూకీ తెలిసిన బంధువులు లేదా స్థానికులు ఎవరైనా ఉంటే వెంటనే చిలకలగూడ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ నెంబర్ : 8712661252.

## డిండి: సిపిఐ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

సిపిఐ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించిన 'బలావ్ జరూరి హై' ధర్నాకు డిండి మండలం నుంచి పార్టీ నాయకులు తరలి వెళ్లారు దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు నాయకులు కనకచారి, నరసింహ, శైలేష్, మైనద్దీన్, నవీన్ తదితరులు ఢిల్లీకి బయలుదేరారు

## మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలపై సమీక్ష సమావేశం.






ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

మహబూబాబాద్ జిల్లా(ఆగస్టు 31)కలెక్టరేట్‌లో రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహనిర్మాణ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, రెవెన్యూ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా అందించే చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.
ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,కడియం కావ్య , ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన గృహనిర్మాణ, రెవెన్యూ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రివర్యులను కోరారు.
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా చర్చించి, అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కమిటీలో పూనెం సరోజకు కీలక బాధ్యతలు.



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పునెం సరోజకు కీలక బాధ్యతలు అప్పగించారు.ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.
మహిళా సమస్యల పరిష్కారంతో పాటు మహిళల అభ్యున్నతి కోసం పూనెం సరోజ చేస్తున్న సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆమెకు జిల్లా కమిటీలో బాధ్యతలు అప్పగించడం పట్ల అక్షర మహిళా మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి,క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

**సేవలను గుర్తించిన అధిష్టానం**

కొన్నేళ్లుగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు గురిజాల గోపి నేతృత్వంలో పార్టీ బలోపేతంతో పాటు పేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పూనెం సరోజ ముందుకు సాగుతున్నారు.రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలిగా ఆమె చేస్తున్న సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది.మాజీ కేంద్రమంత్రి,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆశీస్సులతో,జిల్లా కాంగ్రెస్ నాయకుడు గురిజాల గోపి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పూనెం సరోజ తెలిపారు.
టీపీసీసీ,డీసీసీ అధ్యక్షులకు కృతజ్ఞతలు
జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేషుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్నలకు పూనెం సరోజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చిన యువకులు





ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

వేల్పూర్ మండలంలోని మోతే-వేల్పూర్ మధ్య రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు అవి మరింత ఎక్కువ అయ్యాయి. సోమవారం రోజు ఉదయం బైక్ స్కిడ్ అయ్యి తండ్రి కూతుళ్లకు ఇదే గుంతలో పడి ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మోతే గ్రామానికి చెందిన కొందరు యువకులు సిమెంటు కంకరతో ఈ భారీ గుంతలను సొంత ఖర్చులతో పూడ్చారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోవడంతో మేమే గుంతలను పూడ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, భరత్, సుమన్, రంజిత్ పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తల్లి లక్ష్మి మృతిచెందగా ఆయా కుటుంబాలను పరిమర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తల్లి గంగమ్మ,జగిత్యాల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్ తల్లి మీనాక్షమ్మ చనిపోగా వారి రెండు కుటుంబాలను పర్మర్శించిన అడువల జ్యోతిలక్ష్మన్**





ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవి గారి తల్లి లక్ష్మీ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తల్లి గంగమ్మ అనారోగ్యంతో మరణించగా, అలాగే జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రాదర్ డా. ఈశ్వరమ్మ, డాక్టర్ అమరేశ్వరి, డాక్టర్ శ్వేత వాళ్ళ అమ్మ మీనాక్షమ్మ అనారోగ్యంతో మరణించగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి-డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి సీఎంఆర్ఎఫ్ రూ.45,31,100/- రూపాయల విలువైన 150 చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

**చిన్నా రెడ్డి మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రేపటికి సెప్టెంబర్ ఒకటి నాటికి విజయవంతంగా వెయ్యి రోజుల మైలురాయిని చేరుకుంటుందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను పాలనకు కేంద్ర బిందువుగా చేసుకొని సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ వెయ్యి రోజుల పరిపాలన తెలంగాణ ప్రగతిలో కొత్త అధ్యాయన్ని నమోదు చేసుకుంటుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి పేద వారికి అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని కోరారు.గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూనే,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.
సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం పేదోళ్ల ఆరోగ్యానికి కొండంత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా మానవతా ధృక్పథంతో అందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్,వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by: VENKATESHAM and printed, At KARSHAK Art printers 40, A.P.H.B.Blocks, vidyanagar, hyderabad Dist: 500 044 (Telangana)
published From: Flat No: 13. MCH Colony, Amberpet, Hyderabad Dist-500 013 (Telangana) Editor: VENKATESHAM, 9494184136

## సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం మండల పరిధిలోని చిన పర్లపాయ తండా నందు రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు సేవలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లెలన్నీ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రిశివారెడ్డి,నర్రా గుర్వారెడ్డి, సంజీవరెడ్డి, ముప్పళ్ళ శ్రీనివాసరావు, కొర్ర రవింద్రనాయక్ , వడితె కొండా నాయక్, కొర్ర బాలు నాయక్, వడితె ధనుంజయ నాయక్,కొర్రమంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కానిస్టేబుళ్ల పై సస్పెన్షన్ వేటు

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

విదేశీయుడి పాస్పోర్ట్ పునరుద్ధరణకు రూ.5 లక్షలు డిమాండ్ చేసిన వ్యవహారంలో ఇద్దరు కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మాచర్లలో బంగ్లాదేశ్ దేశానికి చెందిన వ్యక్తి పాస్ ఫోర్ట్ గడువు ముగియడంతో పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకున్నారు. కానిస్టేబుల్స్ డబ్బులు తీసుకున్నట్లు బాధితుడు ఉన్నతాధికారుల విచారణలో తెలిపారు. దీంతో మాచర్లలో పనిచేస్తున్న ప్రత్యేక విభాగానికి చెందిన కానిస్టేబుల్ తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్ను సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

మాచర్ల కానిస్టేబుల్ పై ఇదివరకే ఉన్న అవినీతి ఆరోపణలతో పాటు వైకాపా నాయకులకు పోలీసు శాఖకు చెందిన సమాచారాన్ని చేరవేశారన్న దానిపై కూడా విచారిస్తున్నారు.

## ఇద్దరు కానిస్టేబుళ్ల పై సస్పెన్షన్ వేటు

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

విదేశీయుడి పాస్పోర్ట్ పునరుద్ధరణకు రూ.5 లక్షలు డిమాండ్ చేసిన వ్యవహారంలో ఇద్దరు కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మాచర్లలో బంగ్లాదేశ్ దేశానికి చెందిన వ్యక్తి పాస్ ఫోర్ట్ గడువు ముగియడంతో పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకున్నారు. కానిస్టేబుల్స్ డబ్బులు తీసుకున్నట్లు బాధితుడు ఉన్నతాధికారుల విచారణలో తెలిపారు. దీంతో మాచర్లలో పనిచేస్తున్న ప్రత్యేక విభాగానికి చెందిన కానిస్టేబుల్ తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్ను సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. మాచర్ల కానిస్టేబుల్ పై ఇదివరకే ఉన్న అవినీతి ఆరోపణలతో పాటు వైకాపా నాయకులకు పోలీసు శాఖకు చెందిన సమాచారాన్ని చేరవేశారన్న దానిపై కూడా విచారిస్తున్నారు.

## సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం వెల్దుర్తి మండల పరిధిలోని చినపర్లపాయి తండా నందు రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు సేవలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లెలన్నీ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్ళం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, నర్రా గురవారెడ్డి, సంజీవరెడ్డి, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, కొర్ర రవింద్రనాయక్ , వడితె కొండా నాయక్, కొర్ర బాలు నాయక్, వడితె ధనుంజయ నాయక్, కొర్ర మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య లేకపోతే మనిషికి మనుగడే లేదు :
## కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



విద్య ద్వారానే సమాజం స్థాపించ వచ్చునని, నేటి పోటీ ప్రపంచంలో విద్య లేకపోతే మనుగడ లేదని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. కార్డ్స్ సంస్థ బాలబాట శాఖ ఆధ్వర్యంలో మాచర్ల వెలుగు ఆఫీసులో ఏర్పాటు చేసిన బాలబాట డివోల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు.

మరో అతిథి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే నాయకత్వం లక్షణాలు అలవర్చుకొని భారతదేశానికి మంచి పౌరుడిగా ఎదగాలని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయుట కార్డ్స్ సంస్థ అభినందనీయమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి బాపట్ల డిడి సువర్ణ రాజు, గుంటూరు కార్డ్స్ సంస్థ డిగ్రీ కాలేజీ ఎకనామిక్ లెక్చరర్ ఆదేయ్య తదితరులు హాజరై మాట్లాడారు. అనంతరం 10 రకాల కూరగాయల విత్తనాలు డిఓలకు పంపిణీ చేశారు.

బాలబాట డిఓ లతో డ్రిల్ చేయించి బాలబాట ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాదరావు, మాచర్ల బాలబాట ఎస్ సి ఓ కుక్కమూడి యాకోబు,రెంటచింతల ఏ సి ఓ కటికల రవి మరియు డి వో లు (డెవలప్మెంట్ ఆర్గనైజర్స్) తదితరులు పాల్గొన్నారు అనంతరం. 36 మంది డిఓలకు ప్రొవిజన్స్ పంపిణీ చేశారు.

## చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి పై తీసుకోవాలని ఎంపీడీవోకు ఫిర్యాదు



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ఒంటిమిట్ట మండలం చింతరాసుపల్లె పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మకు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి టిడిపి నేత బొబ్బిలి రాయుడు సోమవారం ఫిర్యాదు చేశారు

. చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి సెలవు పెట్టకుండా విధులకు దుమ్మా కొడుతున్నారని తెలియజేశారు. అంతేగాక గతంలో కూడా అనేక పర్యాయాలు విధులకు డుమ్మా కొడుతున్నాడని ఆరోపించారు. చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీడీవో సుజాతమ్మ జిల్లా పంచాయతీ అధికారి కి చింతరాజు పల్లె కార్యదర్శి పై చర్య తీసుకోవాలని సిపార్సు చేశారు.

## గుడివాడ శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు....
## ఉత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే రాముకు వివరించిన...
ఆలయ ధర్మకర్తల కమిటీ
ప్రజలందరిపై కృష్ణ భగవాన్ కరుణ కటాక్షాలు ఉండాలి...
భక్తులందరికీ ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు...
ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తాం....

ప్రజలందరిపై కృష్ణ భగవానుని కరుణాకటాక్షాలు ఉండాలని, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. కృష్ణాష్టమి వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్న ఎమ్మెల్యే రాము ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడ పట్టణంలోని అత్యంత ప్రాచీనమైన గీత భవన్ రోడ్డులోని శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు.

రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంగడాల సతీష్, కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంగడాల సతీష్, కమిటీ సభ్యులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవ ఏర్పాట్ల వివరాలను ఎమ్మెల్యే రాముకు వివరించారు.

**అనంతరంఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..**

గుడులకు నిలయమైన గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

పురాతన ఆలయాల పరిరక్షణతో పాటు దేవాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వేణుగోపాలస్వామివారిఆశీస్సులుపొందాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ అంగడాల సతీష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు , శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, ధర్మకర్తల కమిటీ సభ్యులు కాజ శ్రీనివాస్,కొల్లిపర ఆంజనేయులు,మరీదు సీతారామయ్య,పతకమూరి శాంతి,మునగ దుర్గాపద్మజ,మానేపల్లి నాగమణి, దిల్లాన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సమాయత్తం
## అనంతగిరిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనంతగిరి మండల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చెట్టి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన ఫలితాలు సాధించే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి పంచాయతీలో పార్టీ పరిస్థితిని సమీక్షిస్తూ, గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయాలనిఇన్చార్జిచెట్టిచిరంజీవి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చెట్టి చిరంజీవి మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతం అనేది కేవలం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా కాకుండా ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య నిరంతరం ఉండటం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిపై ప్రజల తరఫున పోరాటం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతినాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడంతో పాటు, జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని చెప్పారు.

మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూ.. అనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల కృషిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుంచి జనసేన పార్టీ తరఫున సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకులు ముందుకు రావాలని చిట్టం మురళి పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

“ప్రతి గ్రామం మనదే.. ప్రతి పంచాయతీలో జనసేన జెండా బలంగా ఎగరాలి. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది” అని మురళి పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని రాబోయే ఎన్నికలకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.

అలాగే ప్రతి పంచాయతీలో స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని ఎన్నికల వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో చర్చించారు. గ్రామస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా నాయకులు చర్చించారు.

ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంగళ, మండల కార్యదర్శి లక్ష్మణ్, వీర మహిళ రత్నప్రియ, కార్యదర్శి బుజ్జిబాబుతో పాటు వివిధ పంచాయతీలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీకి బలమైన పునాది ఏర్పాటు చేయాలని నాయకులు నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని నాయకులు పేర్కొన్నారు.

ఈ సమావేశంతో అనంతగిరి మండల జనసేన పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో ప్రతి పంచాయతీలో సమావేశాలు నిర్వహించి పార్టీని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు నిర్ణయించారు.

## ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి : మాచర్ల ఆర్టీసీ డిఎం కు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026





మాచర్ల డిపో పరిధిలో ప్రయాణికులకు, బస్సు సర్వీసులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుకుమూడి ప్రసాద్ మరియు ప్రజా సంఘాల నాయకులు మాచర్ల డిపో మేనేజర్ సుచరిత మార్గరైట్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మాచర్ల పట్టణంలోని డిఎం కార్యాలయంలో ఆమెను ప్రసాద్ మరియు ప్రజా సంఘ నాయకులు కలిసి ప్రయాణికుల సమస్యలపై ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిర్ణీత స్టాపింగ్ స్టేజీలలో బస్సు డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని ,ఆపే విధంగా చూడాలని ,సమయపాలన పాటించకుండా ఆలస్యంగా బస్సులను నడపడం జరుగుతుందని,కండక్టర్స్ డైవర్స్ ప్రయాణికులతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు విద్యార్థులతోదురుసుగాప్రవర్తించడంజరుగుతుందని, టికెట్ తీసుకున్న తర్వాత ఇవ్వవలసిన చిల్లర టిక్కెట్ మీద రాయడం లేదని, రాసే విధంగా చూడాలని, కొన్ని బస్సుల కండిషన్ సరిగా ఉండటం లేదని, కిటికీలు,సీట్లు విరిగిపోవడం, బస్ సీలింగ్ లీకేజీలు కావడం వల్ల వర్షాలు పడినప్పుడు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ,వారికి రక్షణ ఉండటం లేదని బస్సులోపల శుభ్రత ఉండటం లేదని ,అలాగే బస్టాండ్లలో ప్లాట్ ఫారంలు,మరుగుదొడ్లు,అపరిశుభ్రంగాఉంటున్నాయని ,బస్టాండ్ లోపల ఉండే క్యాంటీన్లు, దుకాణాలలో ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ రేట్లకు వస్తువులను దుకాణదారులు అమ్మడం జరుగుతుందని, వీటివల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని , కొన్ని సందర్భాలలో డ్రైవర్లు బస్టాపుల వద్ద బస్సులు ఆపకపోవడం వల్ల ప్రయాణికులు ప్రమాదాలు గురికావడం జరుగుతుందని సమస్యలు పరిష్కరించాలని ప్రసాద్ ఆమెను కోరారు.

అలాగే మాచర్ల నుండి నరసరావుపేటకు ఎక్స్ప్రెస్ బస్సులను నడపాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలపై డిపో మేనేజర్ సుచరిత మార్గరైట్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారని ప్రసాద్ అన్నారు. అనంతరం ఇటీవల మాచర్ల ఆర్టీసీ డిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుచరిత మార్గరెట్ ను శాలవాలతో ఘనంగా సత్కరించి వారు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. వినతి పత్రం అందజేసి ఆమెకు అభినందనలు తెలియజేసిన వారిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవేర్నెస్ ఆర్గనేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు,బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి,సీనియర్ దళిత నాయకుడు ఆరుమళ్ళ ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

# గురువు అంటే పాఠం చెప్పేవారు మాత్రమే కాదు..

- జీవితాన్ని నేర్పే తీర్చి దిద్దే మార్గదర్శి
- నిదర్శనం చల్లా వెంకట ఆదినారాయణ
- మొగల్తూరు ఎంఈఓ శామ్యూల్ జాన్






ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ఉదయం మొదలయ్యేది పాఠశాలతో.. రోజు ముగిసేది విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచనలతో.. ఉపాధ్యాయుడి జీవితం సాధారణ ఉద్యోగంలా కనిపించినా.. దాని వెనుక ఎంతో బాధ్యత దాగి ఉంటుంది. తరగతి గదిలో పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు సరైన దిశ చూపించడం ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత. విద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావించే అరుదైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఒక విద్యార్థి మంచి స్థాయికి ఎదిగినప్పుడు.. ఆ విజయానికి తన బోధన కూడా కొంత కారణమైందనే సంతృప్తి గురువుకు దక్కుతుంది. సమయపాలన.. ఆరోగ్యకరమైన జీవనశైలి

ఉపాధ్యాయుడికి సమయపాలన ఎంతో ముఖ్యం. ఉదయాన్నే పాఠశాలకు చేరుకోవడం, తరగతులకు సిద్ధం కావడం, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, పాఠ్య ప్రణాళికను రూపొందించడం వంటి పనులతో రోజు బిజీగా సాగుతుంది. ఇంత బిజీ షెడ్యూల్‌లోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అవసరం. తగిన నిద్ర, సమతుల ఆహారం, రోజువారీ వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు ఉపాధ్యాయుడి జీవనశైలిలో భాగం కావాలి.

విద్యార్థులతో అనుబంధమే ప్రత్యేకం ఉపాధ్యాయుడి జీవనశైలిలో విద్యార్థులతో అనుబంధం ప్రత్యేకమైనది. కేవలం మార్కుల కోసం కాకుండా.. విద్యార్థి వ్యక్తిత్వ వికాసం కోసం పనిచేసే గురువు ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఈ జాబితాలో చల్లా వెంకట ఆదినారాయణ మాస్టర్ సరిగ్గా సరితూగుతారని మొగల్తూరు ఎంఈఓ 2 సామ్యూల్ జాన్ అన్నారు. మాస్టర్ వద్ద విద్యాబుద్ధులు పొందిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించారని భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో నిలవాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఆదినారాయణ మాస్టర్ కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని ఏదైనా అనుకుంటే సాధించేవరకు వెనక్కి తగ్గరని అన్నారు. ఈయన సేవలు లైన్స్ క్లబ్ సేవలకు సమానంగా ఉన్నాయని గుంటపల్లవ పాలెం ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఆదినారాయణ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక మంచి మాట. ఒక చిన్న ప్రోత్సాహం.ఒక సరైన సలహా. విద్యార్థి జీవితాన్ని మార్చగలవు. అందుకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు.. జీవిత పాఠాలు నేర్పే మార్గదర్శి. తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ వృత్తి నిజంగా ఒక జీవనశైలి ఒక బాధ్యత ఒక సేవ. అని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు ఆదినారాయణ మాస్టర్ రిటర్న్ గిఫ్ట్ బహుకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రిటర్న్ గిఫ్ట్ లో హాజరైన ఉపాధ్యాయులకు సాలువా కప్పి సన్మానించారు.

అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ మాస్టర్ మాట్లాడుతూ నాకు సేవ చేసే అలవాటు ఉంది కానీ ఇతరులతో సేవ చేయించుకోవడం తనకు చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండదని అందువల్ల ఈ కార్యక్రమానికి ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి ధనుంజయరావు, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్, కొల్లాటి ఏడుకొండలు గ్రామ పెద్ద, స్కూల్ హెడ్ మాస్టర్ పెంకే త్రినాధరావు, గుడాల తాతారావు ప్రధాన కార్యదర్శి, ఆనంద్, లక్ష్మణ్ కుమార్, మదన్ మోహన్, బాల బాలాజీ, వినాయక, డీఈవో కాశీ విశ్వేశ్వర రావు, సూర్య ప్రకాష్, సీతారత్నం అంగన్వాడి టీచర్, దివ్యకృప విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

- మొగల్తూరులో మోహరించిన రాష్ట్రస్థాయి అధికారులు
- పోలీసులు, డాగ్ స్క్వాడ్ తో తనికిలు
- రాష్ట్ర స్థాయి అధికారులు అండర్ లో మొగల్తూరు గ్రామం






ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మొగల్తూరులో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. సీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు మొగల్తూరులో మోహరించారు.

హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్, రహదారులు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పూర్తి చేశారు. మునిపెన్నడు ఈ తరహా పారిశుద్ధ్యం పోలీస్ భద్రత చూడలేదని మొగల్తూరు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. సీఎం పర్యటన కోసం మొగల్తూరుసర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులు, రాయితీలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

జిల్లాలోపరిశ్రమల స్థాపనను ప్రోత్సహించేందుకు పారిశ్రామికవేత్తలకు అవసరమైన అనుమతులు, రాయితీలను సకాలంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన వెబెక్స్ ద్వారా జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మరియు ఎగుమతుల కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పన, సింగిల్ డెస్క్ ద్వారా అనుమతులు, పరిశ్రమలకు అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ బాబు జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఇప్పటికే 11 మెగా పరిశ్రమలు రూ.43,650 కోట్ల పెట్టుబడితో 16,380 మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. అలాగే 45 భారీ పరిశ్రమలు రూ.5,478 కోట్ల పెట్టుబడితో 9,429 మందికి ఉపాధి కల్పిస్తున్నాయని వెల్లడించారు. అదేవిధంగా 36,599 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) రూ.7,164 కోట్ల పెట్టుబడితో 3.22 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని వివరించారు.

ఇంకా 35 భారీ పరిశ్రమలు రూ.69,302 కోట్ల పెట్టుబడితో 97,836 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో వివిధ దశల్లో అమలులో ఉన్నాయని జనరల్ మేనేజర్ శ్రీధర్ బాబు తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మొత్తం 386 దరఖాస్తులు అందగా, వాటిలో 365 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. మరో 19 దరఖాస్తులు వివిధ శాఖల పరిశీలనలో ఉన్నాయని, వాటికి వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

పరిశ్రమల రాయితీలకు సంబంధించి 14 క్లెయిమ్‌లకు రూ.1,56,42,062 రాయితీలు మంజూరు చేసినట్లు జనరల్ మేనేజర్ వివరించారు. ఇందులో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 6 దరఖాస్తులకు రూ.1,45,65,418, వెనుకబడిన వర్గాలకు చెందిన 5 దరఖాస్తులకు రూ.4,27,282, జనరల్ వర్గాలకు చెందిన 3 పరిశ్రమలకు రూ.6,49,362 రాయితీలు మంజూరు చేసినట్లు తెలిపారు.


సమావేశంలో ఆర్డీఓలు, ఏపీఐఐసీ జెడ్ఎం, ఎల్‌డీఎం, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు వెబెక్స్ ద్వారా పాల్గొన్నారు.

# నరసాపురం నియోజకవర్గానికి విచ్చేయుచున్న సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

నరసాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సర్వం సిద్ధమైంది. నరసాపురం, మొగల్తూరు ప్రాంతాల్లో సీఎం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఘన స్వాగతం పలికేందుకు నరసాపురం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనతో నియోజ కవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకుమరింతఊపునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన మరియు సభను విజయవంతం చేయాలని కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.




# జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026

సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిశ్రీకొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేనపార్టీనాయకులు, జనసైనికులకు పిలుపునిచ్చారు.

సోమవారం బర్రింకాలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు, వేడుకలు, ర్యాలీలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.

ప్రతి గ్రామంలో జనసేనాని పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. టి. నరసాపురం మండలంలో ప్రత్యేకంగా భారీ స్థాయిలో జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి జనసేన నాయకులు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ ర్యాలీలతో కార్యక్రమాలను ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, పేదలు, నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఈ వేడుకల్లో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

ఈ సమావేశంలో జనసేన నాయకులు బండారు అనిల్ కుమార్, రూపా సత్యనారాయణ, పద్దం వెంకటకృష్ణ, వామిశెట్టి మధు, కొప్పుల రాజేష్, చిరంజీవి, మేచినేని సంజయ్, మంత్రి గోపాలకృష్ణ, కంపసాటి రమేష్, తొమ్మిదేళ్ల శ్రీను, జట్ల సత్యనారాయణ, నవీన్, పూనెం రాజా, సంకుల రామకృష్ణ, మారిశెట్టి సాయి మణికంఠ, శొంఠి రామకృష్ణ, సింగూలూరి ఏసుబాబు, గోలిశెట్టి శ్రీనివాస్, కరాటం సతీష్, తొమ్మిదేళ్ల దుర్గా ప్రసాద్, గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్ తీరుపై చల్లవారిపల్లె గ్రామస్తుల ఫిర్యాదు

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



నిమ్మనపల్లి తహాశీల్దార్ తపస్విని తీరుపై చల్లవారిపల్లె గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానిక వివాదంపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన తమతో తహాశీల్దార్ అనుచితంగా మాట్లాడి, మనోభావాలను దెబ్బతీశారని ఆరోపిస్తూ సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విలేజ్ నడిబొడ్డున ఉన్న పురాతన చావిడి వద్ద మదరసా, ఇతర నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. చావిడి పక్కనే బేతాళుడి గుడి ఉన్నందున అక్కడ ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై తహాశీల్దార్‌ను కలిసిన సమయంలో తమ పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించారని గ్రామస్తులు ఆరోపించారు. ఒక వర్గానికి చెందిన సుమారు 10 మందిని లోపలికి అనుమతించి మాట్లాడారని, తమ తరఫున కేవలం ఐదుగురినే అనుమతించారని తెలిపారు.అదేవిధంగా గ్రామ సమస్యను వివరిస్తున్న సమయంలో వినాయక చవితి పూజలు, ఉత్సవాలను ఉద్దేశించి తహాశీల్దార్ తపస్వినిహేళనగామాట్లాడారనిగ్రామస్తులుఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తహాశీల్దార్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, చల్లవారిపల్లెలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిష్పక్షపాతంగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు ఉంది కూటమి ప్రభుత్వ తీరు

- మదనపల్లె తాగు నీటి సమస్య పట్ల చిత్తశుద్ధి లేని పాలకులు...
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మదనపల్లె వైసిపి ఇన్ ఛార్జ్ నిస్సార్ అహ్మద్....

ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026



మదనపల్లె పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, యుద్ధ ప్రాతిపదికన శాండ్ రింగ్ బండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు కూడా రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. 2011 జనగణన ప్రకారం మదనపల్లె పట్టణ జనాభా సుమారు 1.36 లక్షలు కాగా, ప్రస్తుతం పట్టణ జనాభా సుమారు రెండు లక్షలకు చేరువలో ఉన్నట్లు అంచనాలు ఉన్నాయని తెలిపారు.

పట్టణ నీటి సరఫరా ప్రణాళికల్లో సాధారణంగా ఉపయోగించే 135 లీటర్లు/వ్యక్తి/రోజు ప్రమాణాన్ని తీసుకుంటే, 2011 జనాభాకే రోజుకు సుమారు 1.83 కోట్ల లీటర్లు (18.3 MLD) నీరు అవసరమవుతుందని, ప్రస్తుత జనాభాను సుమారు రెండు లక్షలుగా పరిగణిస్తే రోజుకు దాదాపు 2.7 కోట్ల లీటర్ల (27 MLD) నీటి అవసరం ఏర్పడుతుందని వివరించారు.

నీరు వచ్చే సమయంలో నిల్వ చేసుకునే సామర్థ్యం ఉండాలని అందుబాటులోకి వచ్చే నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మదనపల్లె వైయస్సార్ సిపి ఎస్. నిసార్ అహమ్మద్ అన్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు నీరు వచ్చినా, ఆ నీటిని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో సురక్షితంగా నిల్వ చేసుకునే పరిస్థితులు పూర్తిస్థాయిలో లేకపోతే ప్రజలకు ఆ నీటిని ఎలా అందిస్తారని ప్రశ్నించారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు అనుసంధానం చేసి మదనపల్లెకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు చేపట్టిన నేపథ్యంలో, నీరు వచ్చే సమయానికి అన్ని రక్షణ చర్యలు పూర్తి చేసి సిద్ధంగా ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ట్యాంక్‌లో నీటిని నిల్వ చేసే ముందు బండ్ బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట శాండ్ రింగ్ బండ్/ఇసుక బస్తాల రక్షణ బండ్‌ను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని, నీరు వచ్చిన తర్వాత బండ్‌కు నష్టం జరిగి నిల్వ నీరు వృథా అయితే, అది మదనపల్లె ప్రజలకు తీవ్ర నష్టం కలిగించడంతో పాటు ప్రభుత్వానికి కూడా ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉందని, కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసే పరిస్థితి ఏర్పడితే, ఆ నీటిని సమర్థవంతంగా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నిల్వ చేసుకునేందుకు అధికారులు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

"నీరు వచ్చిన తర్వాత ఏర్పాట్లు చేయడం కాదుడ నీరు వచ్చేలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. మదనపల్లె ప్రజలకు ఉపయోగపడాల్సిన ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలి" అని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి పి రాఘవ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, గుండ్లూరు రఫీక్,ఈశ్వర్ నాయక్, ప్రసాద్ బాబు, పాల్ చంద్రశేఖర్, సుధాకర్, మాజీ సర్పంచ్ లు నాగరాజ రెడ్డి, శరత్ రెడ్డి, తట్టి నాగరాజ రెడ్డి, నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు, యూనస్, కొత్తపల్లి మహేష్, ఎన్. నవాజ్ అలీ ఖాన్, తాజ్ భాషా, సాదిక్, యాసీన్, నూర్ మొహమ్మద్ ఖాన్ , చిప్పిలి మల్లికార్జున రెడ్డి, బొమ్మిశెట్టి మధు, రాజేశ్, ఆవుల విశ్వనాథ్, వడిగల శ్రీకాంత్, తాళే సుబ్రహ్మణ్యం, చరణ్, జాఫర్, రియాజ్, జైనుల్లా, వినుత బాయి, నాగమణి, షేక్ షమ, మహేశ్, షేక్ జబి, ముజీబ్ , ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక డివిజన్‌లో అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు రోడ్ల దుస్థితి పై మాజీ కార్పొరేటర్ అలకుంట సరస్వతిహరి ఆవేదన



**హైదరాబాద్, ఆగస్టు 31:**

తార్నాక డివిజన్‌లోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కార్పొరేటర్ అలకుంట సరస్వతిహరి ఆవేదన వ్యక్తం చేశారు.

తార్నాక డివిజన్‌లోని నాగార్జున నగర్ నుంచి అండాలు స్వీట్స్ మీదుగా నాచారం వెళ్లే మార్గాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో నిత్యం ప్రమాదాల భయం నెలకొంటోందని, పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

గతంలో డివిజన్‌కు ప్రాతినిధ్యం వహించిన పాలకుల నిర్లక్ష్యం కారణంగానే అంతర్గత రోడ్లు ఈ దుస్థితికి చేరుకున్నాయని ఆమె ఆరోపించారు. ప్రజలకు అత్యవసరమైన మౌలిక వసతులపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు.

నాగార్జున నగర్‌తో పాటు తార్నాక డివిజన్‌లోని అన్ని కాలనీల్లో అధ్వానంగా ఉన్న రోడ్లను జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించేందుకు అధికారులు ఇకనైనా స్పందించి రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అలకుంట సరస్వతిహరి కోరారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి యత్నం

## -కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 31:**

ఏ ఐ సి సి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పై, బీహార్ లో విద్యార్థులపై బీజేపీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం అబిడ్స్ లోని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఇటీవల ఒక దేవాలయంలోకి వెళ్లి వస్తే ఆ దేవాలయాన్ని బిజెపి పార్టీ నాయకులు శుద్ధి చేయడం పై మండిపడ్డారు. బీహార్ లో విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల, విద్యార్థుల పట్ల బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. బిజెపి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న గేటుకు నల్ల రంగు పూసి కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు యూత్ కాంగ్రెస్ శ్రేణులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే యూత్ కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కో ఇంచార్జ్ లు రోషిని జైస్వాల్, భవ్య, శక్తి సూపర్ షి రాష్ట్ర సమన్వయకర్త విద్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, తేజ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లోని న్యూ క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాష్ రావు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 31:**

సికింద్రాబాద్ లోని న్యూ క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాష్ రావు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం క్లబ్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో నోముల ప్రకాష్ రావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో సోమవారం ఆయన వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ రావుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ప్రకాష్



గుప్త, నార్ల దీపక్ గుప్త ఉన్నారు.

## డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమతి నూతన కన్వీనర్‌గా శ్రీ తాడూరి గగన్ కుమార్ ఏన్నిక.




**హైదరాబాద్, ట్రైన్ నైట్ న్యూస్,**

ఆగస్టు:31 : డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌కు సంబంధించిన గణేష్ ఉత్సవ సమితి నూతన కన్వీనర్‌గా శ్రీ తాడూరి కిరణ్ కుమార్‌ను గణేష్ ఉత్సవ సమితి ఫౌండర్లు, మాజీ కన్వీనర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు ధార్మిక సంఘాల ప్రతినిధుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేయడం కోసం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఈరోజు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ (అడ్మిన్ ఎస్ఐ సుధాకర్) మరి డివిజన్ ఎస్ఐ అధికారులను కలిసి సమాచారం అందించడం జరిగింది.

రాబోయే గణేష్ ఉత్సవ కార్యక్రమాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో మరియు సమన్వయంతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుండి సహాయ సహకారాలు అందించాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కోరారు.

అలాగే డివిజన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అవసరమైన సమాచారం, సూచనలు మరియు సహకారాన్ని సమితికి తెలియజేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది. పాల్గొన్నవారు : బి. పుల్లారెడ్డి, కె. రమేష్ యాదవ్, నీరుకొండ సతీష్,తాడూరిగగన్ కుమార్, జి. ఆదినారాయణ చౌదరి, రామ్ సాగర్ కిషోర్ చారి,జి నరసింహ చారి, ఎస్. ఉమేష్, ఏ.మహేష్, పి.ప్రణయ్ పి.ప్రవీణ్ మొదలైన వారు పాల్గొన్నారు

ఇట్లు,
తాడూరి గగన్ కుమార్ గణేష్ ఉత్సవ సమితి
డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కన్వీనర్

## దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి..

**ఓయూ రిజిస్ట్రార్‌ను కోరిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం..**



**తార్నాక, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31 :**

దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన దివ్యాంగుల హక్కుల చట్టం-2016పై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అశోక్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను కలిసి, ఓయూ ఆర్ట్స్ కళాశాలలో చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగుల హక్కులు, ఆత్మగౌరవం, సమాన అవకాశాలపై తగిన అవగాహన లేకపోవడంతో అనేక సందర్భాల్లో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు తెలిపారు. సమాజంలో చట్టంపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం ద్వారా దివ్యాంగుల హక్కులను మరింత సమర్థంగా పరిరక్షించవచ్చన్నారు. ఫోరం విజ్ఞప్తిపై ఓయూ రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి, చట్టం-2016పై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఫోరం ప్రతినిధులు దివ్యాంగుల హక్కుల చట్టం-2016 పుస్తకాన్ని రిజిస్ట్రార్‌కు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి: ఎమ్మెల్యే శ్రీగణేష్..

**అండర్-19 కళాశాలల 70వ క్రీడా పోటీలను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే..**
**చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని విద్యార్థులకు పిలుపు..**





**కంటోన్మెంట్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31 :**

క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వలక్షణాలు,ఆత్మవిశ్వాసంపెంపొందుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో నిర్వహిస్తున్న అండర్-19 కళాశాలల 70వ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ.. 16 నుంచి 19 ఏళ్ల వయసు యువతకు ఎంతో కీలకమని, ఈ దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తునుతీర్చిదిద్దుతాయనిఅన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు ఏకాగ్రతను పెంచి చదువులోనూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడా పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడా సర్టిఫికెట్లు ఉన్నత విద్య ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాకు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతోందన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ యువత, క్రీడాకారులకు అవసరమైన సహకారం అందించడంతో పాటు మైదానాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాశాలలకు, కంటోన్మెంట్ నియోజకవర్గానికి, హైదరాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు..

**సూర్యాపేట, ట్రైనెట్ న్యూస్ , ఆగస్టు 31:**



ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 36 దరఖాస్తులు, డి పి ఓ 7, మున్సిపాలిటీ 5 , డిఎంహెచ్వో 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్య బాధితులకు ఎల్ఓసీ నిధులు అందించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, ట్రైనేట్ న్యూస్, ఆగస్టు 31**



అనారోగ్యసమస్యలతోబాధపడుతున్న సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ఎర్రా రుషి, కంద స్వామిలకు వైద్య చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆర్థిక సహాయం అందించారు.

కొన్నిరోజులుగాఅనారోగ్యసమస్యలతోసతమతమవుతున్న వారు సీతాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్‌ను కలిసి తమకు వైద్య సహాయం అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించి కంద స్వామికి రూ.2.10 లక్షలు, ఎర్రా రుషికి రూ.2 లక్షలు వైద్య చికిత్స కోసం మంజూరు చేయించారు. సోమవారం సీతాఫలమండీలోని తన కార్యాలయంలో బాధితులకు ఎల్ఓసీ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఏ అవసరం వచ్చినా తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సేవలు అందేలా అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు డాక్టర్ సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో నర్సుపై అత్యాచారం, హత్య ఘటనపై ప్రభుత్వం, పోలీసుల తీరు దుర్మార్గం: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం

**కేసును తొక్కిపెట్టేందుకు చూస్తే కోల్‌కతా 'ఆర్జీ కర్' ఘటన తరహాలోనే తీవ్ర పరిణామాలుంటాయి!**
**ఘటనపై పారదర్శకంగా దర్యాప్తు జరపాలి..**
**అవసరమైతే కేసును సీబీఐకి అప్పగించాలి**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళల భద్రత గాలిలో దీపంలా మారిందని బీజేపీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన (ఎస్టీ) యువతిపై జరిగిన అత్యాచారం, హత్య అత్యంత పాశవికమని, ఇది సభ్యసమాజం తలదించుకునే ఘోరమైన ఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవనోపాధి కోసం ఖమ్మం/కొత్తగూడెం ప్రాంతం నుంచి వచ్చిన ఓ యువతి స్థానిక ప్రైమ్ కేర్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ సమీపంలోని హాస్టల్‌లో ఉంటోందని తెలిపారు. పక్కనే ఉన్న మెకానిక్ షాపులో పనిచేసే సనావుల్లా ఖాన్ అనే వ్యక్తి దుర్మార్గంగా హాస్టల్ గదిలోకి చొరబడి ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడని, ఆమె ప్రతిఘటించడంతో అత్యంత కిరాతకంగా హత్య చేశాడని పేర్కొన్నారు. నిందితుడు పెట్రోల్ పోసి ఆధారాలు చెరిపివేసేందుకు సైతం ప్రయత్నించాడని సమాచారం వస్తోందని చెప్పారు. సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు స్పష్టంగా గుర్తించబడినప్పటికీ, పోలీసులు నిన్నటివరకు కేసు నమోదు చేయకుండా, అరెస్టును అధికారికంగా ధ్రువీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. మృతురాలి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి, నష్టపరిహారం పేరుతో నచ్చజెప్పి పోస్టుమార్టం హడావుడిగా ముగించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రయత్నించడం చూస్తుంటే, కేసును తొక్కిపెట్టే కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని వీరేందర్ గౌడ్ ఆరోపించారు.

కోల్‌కతాలోని 'ఆర్జీ కర్' మెడికల్ కాలేజీ ఘటనలో మమతా బెనర్జీ ప్రభుత్వం నేరస్థులను కాపాడేందుకు ఏ విధంగా ప్రయత్నించిందో, తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో నిందితుడిని రక్షించే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా ధ్వజమెత్తారు.

ఒకే వారంలో మహిళలు, మైనర్లపై వరుస అకృత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం నిర్లిప్తంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కొద్దిరోజుల క్రితం ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ మైనర్ బాలికతో అసభ్య వీడియోల్లో పట్టుబడితే... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కనీస ప్రకటన కూడా చేయలేకపోయాయని విమర్శించారు.

తుక్కుగూడ, మంఖాల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా పుట్టుకొచ్చిన హాస్టళ్లు, డ్రగ్స్ వాడకం, సరైన వివరాలు లేని ఇతర ప్రాంతాల వారి వల్ల శాంతిభద్రతలు క్షీణించి స్థానిక మహిళలు, విద్యార్థినులు భయాందోళనలతో జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కేసులో ప్రభుత్వం నిష్పాక్షికంగా, అత్యంత పారదర్శకంగా దర్యాప్తు జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని బీజేపీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం కలిగించేలా దర్యాప్తు జరగకపోతే, ఈ కేసును తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI)కు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## శక్తి స్కీమ్ రద్దు చేయాలని పోస్ట్‌కార్డుల ఉద్యమం

## పాలటెక్నిక్ విద్యార్థులతో కలిపి పోస్ట్ కార్డులు పంపిన BRSV నాయకులు..

**సూర్యాపేట: ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:**



శక్తి స్కీమ్ (G.O. నం.97) ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులతో కలిసి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా BRSV నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూ..

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న శక్తి స్కీమ్ G.O. నం.97)ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్‌కార్డుల ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థులతో పోస్ట్ కార్డుల ఉద్యమం నిర్వహించమన్నారు. శక్తి స్కీమ్ వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శక్తి స్కీమ్ వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యార్థులఅభిప్రాయాలనుపట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, విద్యార్థుల ప్రయోజనాలకుఅనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు విద్యార్థుల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్వీ నాయకులు ఖమ్మంపాటి ఉదయ్, పడిదల నవనీత్, బొల్లం వినయ్, ఎలగబోయిన వంశీ, సాయి, వెంకట్, అభి తదితరులు పాల్గొన్నారు.

## 6న నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో "జిజ్ఞాస" నృత్య కార్యశాల

**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 31:**

భారతీయ శాస్త్రీయ నృత్య రీతులలో విశిష్టతను తెలియజెప్పేందుకు, పరిశోధనా అంశాల ఎంపికపై, పత్ర రచనా పద్ధతి తదితర విషయాలపై అవగాహనను పెంపొందించేందుకు "జిజ్ఞాస" పేరిట ఒక నృత్య కార్యశాలను సెప్టెంబర్ 6, ఆదివారం నిర్వహించనున్నట్టు నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి పత్రికా విలేకరులకు సమితి కార్యాలయంలో తెలిపారు.

శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగే ఈ కార్యశాలలో నాట్య ప్రక్రియలపై పరిశోధనా విధానంలో ప్రామాణిక వ్యాసరచనా పద్ధతిపై ప్రముఖ నృత్య గురువు, అమెరికాలోని అరియ విశ్వవిద్యాలయం ఆచార్య వేలూరి సుమిత్ర సూచనలు చేస్తారని సుధామాల తెలిపారు.

కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రిక ను సోమవారం నవ్య నాటక సమితి కార్యాలయం లో రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకులు జి.వసుంధర సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ .. నృత్య రంగంలో ప్రామాణిక పత్ర రచన చేయాలనుకునే విశ్వ విద్యాలయ



పరిశోధక విద్యార్థులకు, నృత్య కళాకారులకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత రంగాలలో కార్యశాలలను, ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహిస్తూ, కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్య నాటక సమితి కార్యనిర్వాహక సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో

సమితి సభ్యులు డా. ఇందిరా హేమ, వేమరాజు రమాదేవి పాల్గొన్నారు.

## అలరించిన సినీ సుమధుర గీతాలు







**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ ఆగస్టు 31 :**

పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో 'సినీ సుమధుర గీతాలు' అనే అద్భుతమైన సంగీత విభావరిత్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. రమణారెడ్డి సారథ్యంలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## "సేవారత్న" అవార్డు అందుకున్న మారమోని శ్రీశైలం యాదవ్

**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 31 :**

సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తూ.. ప్రజలకు అండగా నిలుస్తున్న మారమోని శ్రీశైలం యాదవ్ సేవా కార్యక్రమాలకు మరో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. ఇటీవల

"స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం" కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ "సేవారత్న అవార్డు"తో ఘనంగా సత్కరించారు. గత కొంతకాలంగా శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు , అన్న ప్రసాద వితరణ, విద్యార్థులకు విద్యా ఫీజుల సహాయం, వైద్య చికిత్సకు ఆర్థిక సహకారం, ఆసుపత్రుల్లో అవసరమైన వారికి మెడికల్ సహాయం, అనాథా, వృద్ధాశ్రమాల్లో ఆహార పంపిణీ, నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు తనవంతు సహాయాన్ని అందిస్తూ సేవా స్ఫూర్తిని చాటుతున్నారు.

ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. "సేవ




చేయడం ద్వారా లభించే ఆత్మసంతృప్తి ఎంతో విలువైనదన్నారు . సమాజంలో అవసరంలో ఉన్న ఒక్క వ్యక్తికి అయినా సహాయం చేయగలిగితే అదే నాకు నిజమైన ఆనందం. ఈ అవార్డు నా సేవా బాధ్యతను మరింత పెంచిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. శ్రీశైలం యాదవ్ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు, మిత్రులు, సేవా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 4న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

**చిక్కడపల్లి,ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 31 :**

శ్రీ కృష్ణ జన్మాష్ట మిని పురస్కరించుకొని శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో బాల బాలికలకు శ్రీ కృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి జీ. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీ త్యాయరాయ గానసభలోని కళా మారుతి మధ కళా వేదికలో బాల బాలికలకు శ్రీ కృష్ణ వేషధారణ పోటీలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అదే రోజు సంగీత, నృత్యోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కృష్ణ తెలిపారు. శ్రీ కృష్ణ వేషధారణ పోటీలలో పాల్గొనే బాల బాలికలు ఆగష్టు 31వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మిగతా వివరాలకు 9494523562 ఫోన్ నెంబర్ కు సంప్రదించవచ్చని ఆయన వెల్లడించారు.











## శ్రీ ఆదిభట్ల సత్య నారాయణదాసు జయంతి వేడుకలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31:**

శ్రీ త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ హరికథా పితామహుడు శ్రీ ఆదిభట్ల సత్య నారాయణదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

"ఎందరో మహానుభావులు అందరికీ వందనాలులి" అనే సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల నారాయణదాసు గారి సాహితీ, సంగీత, హరికథా సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కళా వి ఎస్ జనార్దన్ మూర్తి గారు ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సంగీతాభిమానులు పాల్గొని ఆదిభట్ల నారాయణదాసుగారికళాసేవలనుకొనియాడనున్నారు.హరికథా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించనున్నారు.

కార్యక్రమానికి కళాభిమానులు, సాహితీ ప్రియులు,








సంగీతాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కళాకారులు మనస్ఫూర్తిగా అందించిన సత్కారం జీవితంలో మరువలేనిది ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవ వేడుకలలో పద్మశ్రీ మురళీ మోహన్

**హైదరాబాద్, రవీంద్ర భారతి ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31 :**

జానపద కళాకారులు మనస్ఫూర్తిగా అందించిన సత్కారం తన జీవితంలో మర్చిపోలేనిదని ప్రముఖ సినీ నటుడు ,పద్మశ్రీ' పురస్కార గ్రహీత డా. మాగంటి మురళీమోహన్ అన్నారు. ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'సాంస్కృతికబంధు'సాపల్లికొండలరావు సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, యువ కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం" అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీమోహన్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణ చారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులు ఏ పని చేసినా మనసుతో చేస్తారని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం మారుమున ఉన్న జానపద కళాకారులను గుర్తించి పద్మశ్రీ అవార్డులను ఇవ్వడం విశేషమన్నారు. డాక్టర్ కేవీ రమణ చారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. సారిపల్లి కొండలరావు సారథ్యంలో జానపద కళాకారులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వం మురళీమోహన్ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చిన సందర్భంగా జానపద కళాకారుల సమక్షంలో సత్కరించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సాంస్కృతికబంధు,డా. అక్కినేని నాటక కళాపరిషత్







అధ్యక్షులుసాపల్లి కొండలరావు , యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు వంగా శ్రీనివాస్ గౌడ్, , సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి








**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 31**

గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'ఘంటసాల గాన వారస గోవింద శిఖామణి', మధుర గాయకులు 'గానరత్న' టి.గోవింద్ రావు గ సంగీత స్వరసారథ్యంలోతేలితేలి నా మనసు తెలియకనే నావ వలె ఊగుచున్నది…." తెలుగు – హిందీ సినీ సంగీత విభావరి చిక్కడపల్లి శ్రీత్యాగరా గానసభ మెయిన్ హాల్ లో నిర్వహించారు. సంస్థ అధినేత టి.గోవింద్ రావు నిర్వహణలో ప్రముఖ గాయనీ , గాయకులు సినీ ప్లేబ్యాక్ సింగర్, చంద్రతేజ వి.ఎస్.సుందర్ రావు, ఆర్.శైలజ శ్రీనివాస్. టి.ఎస్.వాణి తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. సూర్యతేజ (కీబోర్డ్), కే.ఎస్.చక్రవర్తి (తబల),సతీష్ (ప్యా?స్) వాద్య సహకారం అందించారు . కార్యక్రమంలో కార్యదర్శి: టి.సాయికుమార్ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది. జగిత్యాల ఎమ్మెల్యే డా, సంజయ్ కుమార్

**ట్రైనెట్ న్యూస్ 31 ఆగస్ట్ 2026**

జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల బోనాల జాతర వర్కింగ్ కమిటీ వారి ఆధ్వర్యం లో ఇటీవల నిర్వహించిన బోనాల జాతర 2026 కార్యక్రమం విజయవంతం కాగా జగిత్యాల బి ఎల్ ఎన్ గార్డెన్స్ లో వారి ఆహ్వానం మేరకు బోనాల జాతర విజయోత్సవ వేడుకలకు హాజరై శు భాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ కళాకారులది తెలంగాణ రావడంలో ముఖ్యపాత్ర ఉద్యమం వారిని ముఖ్యమంత్రి మరువడని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య సింగర్ మల్లిక్ తేజ,సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా, జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ కళాకారుల ఐక్య వేదిక సభ్యులు




Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136